Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

శనివారం
21 సెప్టెంబర్ 2024

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 135
పేజీలు : 6
వెల : 3/-

# శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar



## కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా?

- ఒడ దాటేదాక ఒడ మల్లన్న, ఒడ దాటకా బోడి మల్లన్న అన్నటుంది కాంగ్రెస్ పాలనా
- రైతు భరోసా, రుణమాఫీ పై ఎన్నికల వేల బీరాలు పలికి ముఖ్యమంత్రి ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడు

శుభ తెలంగాణ హైదరాబాద్

రైతులకు, కౌలురైతులకు ఇద్దరికీ రైతుభరోసా ఇస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఒట్టిదేనని తేలిపోయింది. ఇద్దరికీ ఇవ్వడం కుదరదని, ఎవరో ఒకరికి మాత్రమే రైతుభరోసా ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుండబద్దలు కొట్టిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నటుంది కాంగ్రెస్ పాలనా అని తీవ్రంగా విమర్శించారు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు ఇప్పుడు. రైతు భరోసా, రుణమాఫీ పై ఎన్నికల వేల బీరాలు పలికి ముఖ్యమంత్రి ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడని ధ్వజమెత్తారు కేటీఆర్. తాజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నాయి. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని కుండా బద్దలు కొట్టాడు. కౌలు రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. - మిగతా3లో

# హైడ్రాకు హైపవర్!



- విశేషాధికారాలు కల్పిస్తూ క్యాబినెట్ నిర్ణయం..
- వాల్టా, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ చట్టాల అధికారాలు
- 169 మంది అధికారులు, 946 మంది సిబ్బంది
- ఓఆర్ఆర్ లోపలి కోర్ ఏరియా అంతా హైడ్రా పరిధిలోకి
- ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణ బాధ్యత దానిదే
- ఎస్ఎల్బీసీ టన్నెల్ అంచనా వ్యయం 4,637 కోట్లకు
- ట్రిపుల్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ
- తెలుగు వర్సిటీకి సురవరం, మహిళా వర్సిటీకి ఐలమ్మ,
- హ్యాండ్లూమ్ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
- 8 కొత్త మెడికల్ కాలేజీలకు 3వేల పోస్టుల మంజూరు
- ఈ ఖరీఫ్ సీజన్ నుంచే సన్నాలకు రూ.500 బోనస్
- క్యాబినెట్ నిర్ణయాలు.. 3 గంటలపాటు సమావేశం


శుభ తెలంగాణ హైదరాబాద్

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్, అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కి రాష్ట్ర ప్రభుత్వం విశేషాధికారాలు కల్పించింది. ఇందుకు సంబంధించి ఒకటి రెండు రోజుల్లో ఆర్డినెన్స్ జారీ చేయాలని తీర్మానించింది. ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న కోర్ ఏరియా మొత్తాన్ని హైడ్రా పరిధిలోకి తెచ్చింది. ఈ ఏరియాలోని 27 మునిసిపాలిటీలు, 51 గ్రామ పంచాయతీలపై వివిధ శాఖలు, విభాగాలకు ఉన్న అధికారాలు, హక్కులు, స్వేచ్ఛను హైడ్రాకు కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరిగింది. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన సమావేశం దాదాపు మూడు గంటలపాటు కొనసాగింది. ఈ సమావేశంలో హైడ్రాకు అధికారాలు కల్పించడంతోపాటు అదనంగా అధికారులు, సిబ్బందిని డిప్యుటేషన్‌పై ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. దీంతోపాటు హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును - మిగతా3లో



## అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్

- తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారు
- కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైంది
- తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారు
- నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే శ్వాస లేదు
- కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారు
- కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరిత హామీలు అసత్యాలే
- వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోదీ



## టీటీడీ వ్యవహారంపై సిబిఐతో విచారణ జరపండి

- క్షమించని నేరం చేశారు- బండి సంజయ్
- ఏపీ సీఎంకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లేఖ
- ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం ఆందోళన కలిగిస్తోంది
- హిందూ సమాజం మనోభావాలను తీవ్రంగా కలచివేస్తోంది
- లడ్డూ వ్యవహారంలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారు

శుభ తెలంగాణ హైదరాబాద్

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయమై ఏపీ సీఎం చంద్రబాబుకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఇది క్షమించరాని నేరం అన్నారు. ఈ అంశంపై సీబీఐ విచారణ కోరాలన్నారు. ఈ లడ్డూ ప్రసాదం వ్యవహారం శ్రీవారి భక్తకోటిని, యావత్ హిందూ సమాజం మనోభావాలను తీవ్రంగా కలచివేస్తోందన్నారు. ఉన్నతస్థాయి వ్యక్తుల ప్రమేయం లేకుండా ఏళ్లుగా కల్తీ దందా జరిగే అవకాశం ఉండదన్నారు. సీబీఐతో విచారణ జరిపిస్తే నిజాలు నిగ్గు తేలుతాయని, అయితే అంతిమ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. రాజకీయ ప్రయోజనాలను - మిగతా3లో



## హింసను విడనాడాలి

- చొరబాటుదార్లకు చోటు లేకుండా చేయడం బీజేపీతోనే సాధ్యం
- జార్ఖండ్‌లో చొరబాటుదార్లకు చోటు లేకుండా చేయాలంటే అది బీజేపీతోనే సాధ్యం
- మన ఆస్తులను ఆక్రమించి, నకిలీ పెండిండ్లతో మన బిడ్డలను మోసం చేస్తున్నారు
- హింసను వీడి ఆయుధాలు అప్పగించి.. నక్సల్స్ సరెండర్ కావాలి
- ఒకవేళ నక్సల్స్ లొంగిపోని పక్షంలో.. ఎరివేత ఆపరేషన్ ముమ్మరంగా చేస్తాం
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

# అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు

- నూతన రేషన్ కార్డుల కోసం అక్టోబరు రెండో తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచన
- పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం
- అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేదానిపై కసరత్తు
- చాలా రోజులుగా కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపు
- కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు జారీ చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది
- ప్రస్తుతం రాష్ట్రంలో 89.96 లక్షల రేషన్‌కార్డులున్నాయి



శుభ తెలంగాణ హైదరాబాద్

రేషన్ కార్డులు జారీకి పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల కోసం అక్టోబరు రెండో తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల జారీకి సంబంధించి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేదానిపై కసరత్తు చర్చించారు. ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో - మిగతా3లో

# సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట




- ఓటుకు నోటు కేసులో సుప్రీం కీలక నిర్ణయం..
- విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవు
- స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారు
- విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేం
- కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దు

శుభ తెలంగాణ న్యూఢిల్లీ


సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత - మిగతా3లో

## ఆర్ఆర్ఆర్ దక్షిణ అలైన్‌మెంట్‌పై కమిటీ!



- ఆర్ అండ్ బీ ప్రత్యేక సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు
- వడివడిగా దక్షిణ భాగం రహదారి పనులు

# హింసను విడనాడాలి



**న్యూఢిల్లీ :** చొరబాటుదార్లు మన నాగరికతను నాశనం చేస్తున్నారని, మన ఆస్తులను ఆక్రమించి, నకిలీ పెండిండ్లతో మన బిడ్డలను మోసం చేస్తున్నారని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆరోపించారు. జార్ఖండ్‌లో చొరబాటుదార్లకు చోటు లేకుండా చేయాలంటే అది బీజేపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హెూంమంత్రి శుక్రవారం గిరిధ్‌లో ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు.

ఇక అంతకుముందు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా నక్సల్స్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఆయుధాలను వదిలిపెట్టాలని ఆయన కోరారు. హింసను వీడి ఆయుధాలు అప్పగించాలని, నక్సల్స్ సరెండర్ కావాలని ఆయన తెలిపారు. ఒకవేళ నక్సల్స్ లొంగిపోని పక్షంలో.. ఎరివేత ఆపరేషన్ ముమ్మరంగా చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. మావోయిస్టులపై జరిపిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీ విజయాన్ని సాధించాయని అమిత్ షా అన్నారు. ఇప్పుడు ఈ సమస్య ఛత్తీస్‌గఢ్‌లోని నాలుగు జిల్లాల్లో మాత్రమే ఉంని, పశుపతినాథ్ (నేపాల్) నుంచి తిరుపతి (ఆంధ్రప్రదేశ్) వరకు కారిడార్ నిర్మించాలని మావోయిస్టులు ఒకప్పుడు ప్లాన్ చేశారని చెప్పారు. హింసను విడనాడాలని, ఆయుధాలు వదలి లొంగిపోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా నక్సలైట్లకు విజ్ఞప్తి చేశారు. నక్సలైట్లు అలా చేయకుంటే వారిపై సమగ్ర పోరాట యాత్ర చేపడుతామన్నారు. ఛత్తీస్ గఢ్‌లో నక్సలైట్ల హింసాకాండలో 55 మంది బాధితులను షా పరామర్శించారు. 'బస్తర్ పీస్ కమిటీ' రూపొందించిన డాక్యుమెంటరీని కూడా షా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఆయన పంచుకున్నారునక్సలైట్ల హింసను, భావజాలాన్ని దేశంలో రూపుమాపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకున్నారని, ఈశాన్య మిలిటెంట్ల మాదిరిగానే హింసను విడనాడాలని, ఆయుధాలు విడనాడి లొంగిపోవాలని నక్సలైట్లకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.. అని అన్నారు. మీరు మా మాట వినకుంటే నక్సలైట్లను పూర్తిగా అంతమొందించే ఆపరేషన్ ప్రారంభిస్తామని అన్నారు. మార్చి 31, 2026 నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ హింసాత్మకంగా ప్రభావితమైన ప్రజల కోసం హోం మంత్రిత్వ శాఖ త్వరలో సంక్షేమ పథకాన్ని రూపొందించడానికి సన్నాహాలు చేస్తోందని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో హోం మంత్రిత్వ శాఖ సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఉద్యోగాలు, ఆరోగ్య సంరక్షణ, ఇతర రంగాలలో మా సంక్షేమ చర్యల ద్వారా వీలైనంత వరకు సహాయం చేస్తామన్నారు.నక్సలైట్లు తమ స్వలాభం కోసం చాలా మంది ప్రజల హక్కులను లాక్కోవడమే కాకుండా, వారిని తీవ్రంగా హింసించి చంపుతున్నారని, అందుకే ప్రజలు కూడా వారివైపు మొగ్గు చూపవద్దని సూచించారు

## రోడ్‌షోతో ఎన్నికల ప్రచారానికి కేజ్రీవాల్ షురూ



**జగాధరి:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారంనాడు శ్రీకారం చుట్టారు. యమునానగర్‌లోని జగాధరి అసెంబ్లీ నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహించారు. షెడ్యూల్ ప్రకారం 11 జిల్లాల్లో 13 ర్యాలీల్లో కేజ్రీవాల్ పాల్గొనున్నారు. హర్యానాలోని 90 నియోజకవర్గాలకు 'ఆప్' సొంతంగానే పోటీ చేస్తోంది.

**సీతమ్మలా నేనూ అగ్నిపరీక్షను ఎదుర్కొంటున్నా**

సీఎం పదవికి రాజీనామా చేసి ప్రజల వద్దకు వెళ్లడం ద్వారా తాను "అగ్నిపరీక్ష'కు సిద్ధమైనట్టు కేజ్రీవాల్ ఇటీవల తన రాజీనామా అనంతరం వ్యాఖ్యానించారు. "నేను అగ్నిపరీక్షకు సిద్ధమయ్యాను. రాముడు 14 ఏళ్ల అరణ్యవాసం ముగించుకున్నప్పుడు సీతమ్మ తల్లి అగ్నిపరీక్షను ఎదుర్కొంది. అలాంటి పరీక్షనే ఇవాళ నేను ఎదుర్కొంటున్నాను. కేజ్రీవాల్ నిజాయితీపరుడు కాదని ప్రజలు అనుకుంటే నాకు ఓటు వేయవద్దు. కానీ నేను నిజాతీపరుడని విశ్వసిస్తేనే ఓటు వేయండి. ఢిల్లీ ప్రజలు తిరిగి ఎన్నుకున్నప్పుడే సీఎం పదవి చేపడతాను" అని కేజ్రీవాల్ తెలిపారు.

**హర్యానా ప్రచారం**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డబ్‌వాలీ, రానియా, భివాని, మెహమ్, పుంద్రి, రేవారి, దాద్రి, అస్సాంథ్, బల్లడ్‌గఢ్, బద్ర నియోజకవర్గాల్లో కేజ్రీవాల్ ప్రచారం చేయనున్నారు. కీలక నగరాల్లో ర్యాలీలు నిర్వహించి ప్రధానంగా స్థానిక అంశాలపై ప్రసంగించనున్నారు. హర్యానాలో కాంగ్రెస్‌తో సీట్ల షేరింగ్ వ్యవహారంలో అవగాహన కుదరకపోవడంతో ఆప్ సొంతంగానే ఎన్నికల బరిలోకి దిగుతోంది.

# అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్



**వార్ధా/హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ప్రధాని మోదీ. తెలంగాణ రైతుల్ని కాంగ్రెస్ మోసం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో రైతుల రుణం మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్ద పెద్ద వాగ్దానాలు చేసిందని, కానీ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత రైతుల్ని పట్టించుకోలేదని మోదీ తెలిపారు. తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. తెలంగాణ రైతుల్ని పట్టించుకునేవారే లేరని ఆయన అన్నారు. అత్యంత అవినీతికర పార్టీ కాంగ్రెస్ అని మోదీ సీరియస్ అయ్యారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ ఆ పార్టీని నడిపిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ రోజు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, మహాత్మా గాంధీ లాంటి వ్యక్తితో లింకున్న పార్టీ కాదు అని అన్నారు. పీఎం విశ్వకర్మ స్కీమ్‌కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైనట్లు ఆయన తెలిపారు. నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే శ్వాస లేదన్నారు. కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని, రిజర్వేషన్ వ్యవస్థపై అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను స్వంత పార్టీ నాయకులే తప్పుపడుతున్నారని ఆరోపించారు. అవినీతమమైన పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీనే అని, ఆ పార్టీ కుటుంబీకులే .. అత్యంత అవినీతిపరులని మోదీ విమర్శించారు. గణపతి పూజను కూడా కాంగ్రెస్ పార్టీ ద్వేషిస్తుందన్నారు. గణపతి పూజకు వెళ్తే కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. కర్నాటకలో గణపతి బప్పను చెరశాలలో వేశారని, ఓ విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో పెట్టారని ఆయన పేర్కొన్నారు. గణపతి బప్పకు జరిగిన అవమానంపై మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు మాట్లాడడం లేదని, వాళ్లు తమ నోటిని కట్టేసుకున్నరాన్నారు. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, మోసాలు.. అబద్దాలు.. కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయని, మహా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయాలు, అవినీతి కోసం కాంగ్రెస్ పార్టీ రైతుల్ని వాడుకున్నట్లు ఆరోపించారు. రైతుల్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో ఛాన్సు ఇవ్వకూడదని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల ఎదుగుదలను కాంగ్రెస్ అడ్డుకున్నదని, ఈ కులాలను తొక్కిపెట్టిన కాంగ్రెస్‌ను పారద్రోలాలన్నారు. లబ్ధిదారులు కేవలం కార్మికులే కాకూడదని, వాళ్లు ఔత్సాహిక వ్యాపారవేత్తలు కావాలన్నారు. టెక్స్‌టైల్ మార్కెట్‌ను ప్రపంచ వ్యాప్తం చేయాలన్న దీక్ష తమ ప్రభుత్వంలో ఉన్నట్లు చెప్పారు. భారతీయ సంప్రదాయ నైపుణ్యాన్ని దెబ్బీయాలని బ్రిటీష్ పాలకులు కుట్ర పన్నారని, కానీ మహాత్మా గాంధీ గ్రామీణ సంప్రదాయ స్కిల్స్‌కు ఊతం ఇచ్చారని, కానీ స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని పాలించినవాళ్లు విశ్వకర్మ వర్గీయులను విస్మరించినట్లు ప్రధాని మోదీ ఆరోపించారు.

దీంతో ఆ రంగం కుదేలైందన్నారు. విశ్వకర్మ స్కీమ్‌తో గత ఏడాదిలో 20 లక్షల మంది లబ్ధి పొందారని, మరో 8 లక్షల మంది వివిధ స్కిల్స్‌లో శిక్షణ పొందినట్లు చెప్పారు. విశ్వకర్మ యోజన కేవలం ప్రభుత్వ పథకం కాదు అని, వేల సంవత్సరాల నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి వాడుకోవాలన్నారు.

**తెలంగాణలో రుణ మాఫీపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు..!**

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరిత హామీలు అసత్యాలేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణలో రైతు రుణాలను మాఫీ చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులను మోసం చేసిందని చెప్పారు.దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం రుణ మాఫీ కోసం తిరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ రైతులను నిండా ముంచిందని దుయ్యబట్టారు. మహారాష్ట్రలోని వార్ధాలో శుక్రవారం ఓ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇవాళ గతంలోలా లేదని అన్నారు. ఇవాళ కాంగ్రెస్ లో దేశభక్తి స్ఫూర్తి లోపించిందని అన్నారు. విదేశీ గడ్డపై కాంగ్రెస్ నేతలు వాడుతున్న భాషను చూస్తే బాధేస్తోందని చెప్పారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం, దేశ సంస్కృతిని అవమానపరచడం వంటి దేశ వ్యతిరేక అజెండాతో ముందుకెళుతున్నారని ఆరోపించారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ వంటి వారితో ఇవాళ కాంగ్రెస్ పార్టీ నడుస్తున్నదని అన్నారు. ఇవాళ దేశంలో అత్యంత అవినీతి, నిజాయితీ లేని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని మండిపడ్డారు. దేశంలో అత్యంత అవినీతి కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజ కుటుంబమేనని ప్రధాని మోదీ ఆరోపించారు. అవినీతి, కుంభకోణాల్లో కాంగ్రెస్ పార్టీని మించిన వారెవరూ లేరని ప్రధాని ఎద్దేవా చేశారు.

## రాహుల్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు.. బీజేపీపై మండిపడిన ప్రియాంక గాంధీ



**ఢిల్లీ :** లోక్ సభ పక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ సభ్యులు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోదీకి రెండు రోజుల క్రితం లేఖ రాసిన విషయం విదితమే. ఆ లేఖపై గురువారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇంకో లేఖ రాశారు. అందులో రాహుల్‌ను విఫల నాయకుడిగా పేర్కొన్నారు. త్వరలో జరగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ తమ నాయకుడిని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తోందని నడ్డా ఆక్షేపించారు.

యువరాజు ఒత్తిడితో కాంగ్రెస్ 'కాపీ పేస్ట్' పార్టీగా మారిందంటూ ఖర్గేకు రాసిన లేఖలో జేపీ నడ్డా పేర్కొన్నారు. "ఖర్గే లేఖలో రాహుల్ సహా మీ నాయకుల అకృత్యాలను ఉద్దేశపూర్వకంగా మరిచిపోయినట్లు అనిపిస్తుంది. ఆ విషయాలను మీ దృష్టికి వివరంగా తీసుకురావాలని భావించా.. దేశంలోని పురాతన రాజకీయ పార్టీ ప్రస్తుతం యువరాజు రాహుల్ గాంధీ ఒత్తిడితో కాపీ పేస్ట్ పార్టీగా మారిపోవటం బాధాకరం"అని నడ్డా పేర్కొన్నారు.

**చౌకబారు రాజకీయాలు..**

ఈ లేఖపై ప్రియాంక గాంధీ మండిపడ్డారు. ఈ మేరకు ఆమె ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. "ప్రధాని మోదీకి ఖర్గే లేఖ రాశారు. ప్రధానికి ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం, పెద్దల పట్ల గౌరవం ఉంటే ఈ లేఖకు ఆయనే స్వయంగా సమాధానం ఇచ్చేవారు. బదులుగా ఆయన జేపీ నడ్డా ద్వారా చౌకబారు ప్రత్యుత్తరం రాసి పంపారు. 82 ఏళ్ల సీనియర్ నేతను అగౌరవపర్చాల్సిన అవసరం ఏముంది. ప్రశ్నలు అడగడం, మాట్లాడటం ప్రజాస్వామ్యం సంప్రదాయం. సమాజంలో కూడా గౌరవం, మర్యాద వంటి విలువలకు ఎవరూ అతీతులు కాదు. ఖర్గే లేఖకు స్వయంగా సమాధానం ఇచ్చిఉంటే మోదీకి గౌరవంగా ఉండేది. ప్రజల దృష్టిలో ఆయన గౌరవం మరింత పెరిగేది. ప్రభుత్వంలో అత్యున్నత పదవుల్లో ఉన్న నాయకులు ఇలాంటి సంప్రదాయాలను తిరస్కరించడం విచారకరం" అని ప్రియాంక మండిపడ్డారు.

## తిరుమల ప్రసాదం వివాదంలో బీజేపీ పాత్ర ఉంటే ప్రజలు క్షమించరు : ప్రమోద్ తివారీ




తిరుపతి ప్రసాదం లడ్డూల తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వును ఉపయోగిస్తున్నారనే వివాదంపై కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో పంపిణీ చేసే లడ్డూల తయారీలో జంతువుల కొవ్వును వాడుతున్నారని ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామి అయిన టీడీపీ ఆరోపిస్తోందని, ఇది దేశ ప్రజల విశ్వాసాలను బీజేపీ వమ్ము చేయడంగా పరిగణించాలని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో బీజేపీ, బీజేపీ సర్కార్‌లో టీడీపీ భాగస్వామ్య పక్షాలుగా ఉన్నందున ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని వ్యాఖ్యానించారు. ఈ పాపంలో బీజేపీ పాపం ఉంటే దేశ ప్రజలు ఎన్నటికీ కాషాయ పార్టీని క్షమించరని స్పష్టం చేశారు. కాగా, తిరుమల లడ్డూ తయారిలో కల్తీ జరిగిన మాట వాస్తవమేనని టీటీడీ ఈవో శ్యామలారావు స్పష్టం చేశారు. ల్యాబ్ నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా కల్తీ జరిగినట్టు గుర్తించి సరఫరాదారు నుంచి నెయ్యి కొనుగోలును ఆపివేశామని పేర్కొన్నారు. శుక్రవారం టీటీడీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లడ్డూ కల్తీపై వివరాలను వెల్లడించారు.తిరుమల ఆలయాన్ని భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారని, అటువంటి చోట కల్తీ జరగడం దారుణమన్నారు. ఏపీలో అధికార మార్పిడి జరిగిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఈవోగా బాధ్యతలు చేపట్టానని పేర్కొన్నారు. లడ్డూ నాణ్యత, ప్రమాణాలు తగ్గాయని భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి తన దృష్టికి తీసుకొచ్చారని వెల్లడించారు.

## హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల వేడి.. ఆ రాష్ట్ర సర్కారుపై ఖర్గే వ్యంగ్యాస్త్రాలు




హర్యానాలో అక్టోబర్ 5న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. పోలింగ్ తేదీ దగ్గర పడటంతో అక్కడ ఎన్నికల వేడి రాజుకుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఆ రాష్ట్ర ప్రజలపై హామీల వర్షం కురిపిస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హర్యానా ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. అందుకు సంబంధించిన వీడియోను ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. 'నిరుద్యోగం, ద్రవ్యోల్బణం రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. హత్యల్లో, కిడ్నాపింగ్‌లలో హర్యానా సర్కారు నెంబర్ వన్‌గా ఉంది. రైతులకు కనీస మద్దతు ధర లభించలేదు. దానికి బదులుగా వారి కోసం నల్లచట్టాలు వచ్చాయి. హర్యానా ప్రభుత్వం గత పదేళ్లుగా నిద్రపోతోంది. ప్రజలారా మీరు మేల్కొండి..! కాంగ్రెస్ లావో.. హర్యానా బచావో' అని ఖర్గే వీడియోలో పేర్కొన్నారు. తాజాగా కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉచిత వైద్యం 25 లక్షల వరకు పెంచుతూ హామీ ఇచ్చింది. బీజేపీ 10 లక్షల వరకే ఉచిత వైద్యాన్ని అందించనున్నట్లు మేనిఫెస్టోలో తెలిపింది. మహిళలకు నెలకు రూ.2 వేల రూపాయలు అందజేస్తా మని కాంగ్రెస్ ప్రకటిస్తే.. బీజేపీ వంద రూపాయలు పెంచి మహిళలకు రూ. 2,100 ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చింది. అదేవిధంగా బీజేపీ యువతకు రెండు లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చింది.

## వంద రోజుల పాలనలో కాషాయ పాలకులు చేసిందేమీ లేదు

మోదీ ప్రభుత్వం వరుసగా మూడోసారి కేంద్రంలో కొలువుతీరిన తొలి వంద రోజుల పాలనలో చేసిందేమీ లేదని కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ అన్నారు. అన్ని మంత్రిత్వ శాఖలకు తాము 100 రోజుల కార్యాచరణ అజెండా నిర్ధారించుకున్నామని బీజేపీ ఆర్భాటంగా చెబుతూ వచ్చినా వాస్తవానికి చేసింది శూన్యమని మండిపడ్డారు. సచిన్ పైలట్ శుక్రవారం రాజస్థాన్‌లోని టాంక్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.రాజ్యాంగ పదవిలో ఉన్న లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీని బెదిరిస్తున్న నేతలను కూడా కాషాయ పాలకులు వారించకపోవడం వారి స్వభావాన్ని, ఆలోచనా ధోరణిని ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. తొలి వంద రోజుల్లో వారు లేటరల్ ఎంట్రీ, వక్ఫ్ సవరణ బిల్లు చేపట్టినా రెండింటిపై యూటర్న్ తీసుకున్నారని అన్నారు. జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ నేపథ్యంలో ప్రజల దృష్టి మరల్చేందుకు జమిలి ఎన్నికలకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ అనే వార్తలను తెరపైకి తెచ్చారని, ఈ నిర్ణయంపైనా కేంద్ర ప్రభుత్వం యూటర్న్ తీసుకుంటుందని అన్నారుఎన్డీయే ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినా ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఉత్తరాది రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వాస్తవ అంశాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకొచ్చారని అంతకుముందు పైలట్ ఆరోపించారు. ఎన్నో అంశాలను కేంద్ర ప్రభుత్వం చేపట్టాల్సి ఉన్నా పార్లమెంట్‌లో తగినంత సంఖ్యాబలం లేకపోవడంతో యూటర్న్ తీసుకోవాల్సి వచ్చిందని అన్నారు. ప్రస్తుత పార్లమెంటరీ వ్యవస్థలో జమిలి ఎన్నికలు సాధ్యమయ్యే పని కాదని, క్యాబినెట్‌లో ఆమోదించినంత మాత్రాన అమలు అంత సులభం కాదని వ్యాఖ్యానించారు. వీరు గత నిర్ణయాలపై యూటర్న్ తీసుకున్న తరహాలోనే జమిలి ఎన్నికలపైనా యూటర్న్ తీసుకుంటారని అన్నారు.జమ్ము కశ్మీర్‌లో తొలి దశ పోలింగ్‌లో బీజేపీ పూర్తిగా వెనుకబడిందని, హరియాణలో సైతం కాషాయ పార్టీది ఇదే పరిస్థితని పేర్కొన్నారు.

## మమ్మల్ని ఎన్నుకుంటే మళ్లీ 'దర్బార్ మూవ్'



**శ్రీనగర్:** జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో తమను అధికారంలోకి తీసుకు వస్తే చారిత్రక 'దర్బార్ మూవ్'ను పునరుద్ధరిస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా హామీ ఇచ్చారు. జమ్మూ, కశ్మీర్ మధ్య ఐక్యతను పాదుకొలిపేందుకు ఈ చర్య దోహదపడుతుందని చెప్పారు. జమ్ము, కశ్మీర్‌ను రాజకీయంగా, ఆర్థికంగా, భావోద్వేగాల పరంగా అనుసంధానించే వారధి 'దర్బార్ మూవ్' అని గుర్తు చేశారు. ఇందువల్ల రెండు ప్రాంతాల మధ్య ఎలాంటి విభజన ఉండదని, అది ఎంతమాత్రం సరికాదని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దశాబ్దాలుగా అనుసరిస్తున్న 'దర్బార్ మూవ్' ప్రక్రియను పునరుద్ధరిస్తామని వాగ్దానం చేశారు.

**ఏమిటీ దర్బార్ మూవ్**

దీనికి 152 ఏళ్ల చరిత్ర ఉంది. మహారాజా రణబీర్ సింగ్ పాలనలో 1872లో ఈ దర్బార్ మూవ్‌ను ప్రారంభించారు. ఆ ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలన్నీ ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమ్మర్ రాజధాని శ్రీనగర్‌కు షిఫ్ట్ అవుతాయి. ఆ తర్వాత ఆరు నెలలు వింటర్ క్యాపిటల్ జమ్మూకు షిఫ్ట్ అవుతాయి. మే నుంచి అక్టోబర్ వరకూ సమ్మర్ సీజన్‌లో ప్రభుత్వ అధికారులు, యంత్రాగం అంతా శ్రీనగర్ నుంచి పనిచేస్తారు. నవంబర్ నుంచి ఏప్రిల్ వరకూ వింటర్‌లో జమ్ము నుంచి పనిచేస్తుంటారు. రెండు ప్రాంతాల (జమ్ము, కశ్మీర్) మధ్య సమదృష్టితో వ్యవహరించడం ఈ చర్య ముఖ్య ఉద్దేశం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఇది దోహదం చేసేధనే అభిప్రాయం బలంగా ఉంది.

**వివాదం, సస్పెన్షన్**

నిజానికి దర్బార్ మూవ్ విషయంపై ఎలాంటి వివాదం లేనప్పటికీ ఈ చర్య వల్ల రాష్ట్ర ఖజానాకు భారం ఎక్కువవుతోందనే వాదన మాత్రం ఉంది. ప్రభుత్వ ఆఫీసులు, రికార్డులు, సిబ్బందిని తరలించడం వల్ల ఏటా వందల కోట్లు ఖర్చువుతోందని పలువురి వాదన. కోవిడ్ మహమ్మారి సమయంలో ఖర్చు విషయంలో ఈ ఆందోళనలు మరింత పెరగడంతో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ విధానాన్ని 2021 జూన్ 30న సస్పెండ్ చేశారు. అయినప్పటికీ కూడా ఈ అంశం ఈ ప్రాంతంలో రాజకీయంగా, సాంస్కృతిక పరంగా కీలకాంశంగానే కొనసాగుతోంది. సమ్మిళత వృద్ధి, ప్రాంతీయ సామరస్యతకు ఈ చర్య కీలకమనే అభిప్రాయం బలంగానే ఉంది.

# హైడ్రాకు హైపవర్!

-మొదటిపేజీ తరువాయి

సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీగా మార్చాలని నిర్ణయించారు. కోఠిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరును, రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. వీటితోపాటు రాష్ట్రంలో కొత్తగా అనుమతి పొందిన 8 మెడికల్ కాలేజీలకు 3వేల పైచిలుకు బోధన, బోధనేతర పోస్టులను మంజూరు చేయాలని, ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణ అంచనా వ్యయాన్ని రూ.4,637 కోట్లకు పెంచాలని, సన్న వడ్లకు రూ.500 బోనస్‌ను ఈ ఖరీఫ్ సీజన్ నుంచే ఇవ్వాలని, తెల్ల రేషన్‌కార్డులను అక్టోబరు నుంచి జారీ చేయాలని నిర్ణయించారు. క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాకు వివరించారు.

**అన్ని శాఖల అధికారాలు హైడ్రాకు..!**

మంత్రులు వెల్లడించిన వివరాల ప్రకారం.. హైడ్రాను మరింత బలోపేతం చేయాలని క్యాబినెట్ తీర్మానించింది. వాల్టా చట్టం అధికారాలను అప్పగించడంతోపాటు హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, మెట్రో వాటర్ బోర్డుకు ఇప్పుడున్న అధికారాలను హైడ్రా కమిషనర్‌కూ అప్పగించాలని నిర్ణయించారు. ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్‌ఆర్) లోపల ఉన్న కోర్ ఏరియాలోని ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు, నాలాల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను పరిరక్షించే బాధ్యత ఇకమీదట హైడ్రాపై ఉంటుంది. అంటే.. మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు, వివిధ శాఖలకు ఉండే అ?ధికారాలన్నీ హైడ్రాకు ఉంటాయి. ఓఆర్‌ఆర్ లోపలి కోర్ అర్బన్ రీజియన్‌లో జీహెచ్‌ఎంసీతోపాటు స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ హైడ్రా కమిషనర్‌కు అధికారాలు కల్పించేలా చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. కోర్ అర్బన్ సిటీలోని చెరువులు, కుంటలు ఆక్రమణకు గురికాకుండా సీసీ కెమెరాలతో నిఘా పెట్టి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని నిర్ణయించారు. ఇక హైడ్రాకు 169 మంది అధికారులు, 946 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వివిధ శాఖల నుంచి డిప్యుటేషన్‌పై పంపాలని తీర్మానించారు. దీంతోపాటు శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్‌ఎల్‌బీసీ) టన్నెల్ తవ్వకానికి అంచనా వ్యయాన్ని రూ.4,637 కోట్లకు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సవరణ అంచనాలకు ఆమోదం తెలిపింది. టన్నెల్ ద్వారా శ్రీశైలం ప్రాజెక్టు 826 అడుగుల డెడ్ స్టోరేజీ నుంచి ప్రతి రోజూ 4వేల క్యూసెక్కులు, సంవత్సరానికి 30 టీఎంసీల నీరు ఎస్‌ఎల్‌బీసీకి వస్తుంది. ఇక డిండి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు, ఫారెస్ట్ క్లియరెన్స్‌లను త్వరితగతిన పొందాలని, ఈ పనుల కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని నిర్ణయించారు.

**మంత్రివర్గం తీసుకున్న ఇతర నిర్ణయాలు..**

కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టనున్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్‌లో ఈసారి తరగతులను తెలుగు యూనివర్సిటీలోని తాత్కాలిక భవనంలో ప్రారంభించాలని నిర్ణయం. ఒక్కో విద్యార్థికి ప్రతి నెలా రూ.2,500 చొప్పున స్కాలర్‌షిప్ మంజూరు.

రీజినల్ రింగు రోడ్డు (ట్రిపుల్ ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను ఖరారు చేసేందుకు ఆర్‌అండ్‌బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో 12 మందితో అధికారుల కమిటీ ఏర్పాటుకు నిర్ణయం. ఈ కమిటీకి కన్వీనర్‌గా ఆర్‌అండ్‌బీ శాఖ ముఖ్యకార్యదర్శి ఉంటారు. పురపాలక, రెవెన్యూ శాఖల కార్యదర్శులతోపాటు ట్రిపుల్ ఆర్ పరిధిలోకి వచ్చే ఐదారు జిల్లాల కలెక్టర్లు, ఆర్‌అండ్‌బీ శాఖ, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, జియలాజికల్ విభాగం అధికారులు కమిటీలో ఉంటారు.

ప్రస్తుతం అమల్లో ఉన్న పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్‌ను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(ఎసపీఎఫ)కు కూడా వర్తింపజేయాలని నిర్ణయం.

తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మనోహరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కుకు రెవెన్యూ శాఖ నుంచి 72 ఎకరాల భూమిని బదిలీ చేయాలని నిర్ణయం.

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు 58 ఎకరాల భూమిని రెవెన్యూశాఖ నుంచి బదిలీ చేయాలని నిర్ణయం.

ములుగు జిల్లా ఏటూరు నాగారంలో ఏర్పాటు చేసిన ఫైర్ స్టేషన్‌కు 34మంది సిబ్బంది.

రాష్ట్రంలో కొత్తగా అనుమతి పొందిన 8 మెడికల్ కాలేజీలకు 3వేల పైచిలుకు బోధన, బోధనేతర పోస్టుల మంజూరు. భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్.

కోస్గి ఇంజనీరింగ్ కాలేజీకి, హకీంపేటలోని జూనియర్ కాలేజీకి అవసరమైన పోస్టుల మంజూరు.

ఈ ఖరీఫ్ సీజన్ నుంచే సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్. ఇందుకోసం రూ.2,500 కోట్ల కేటాయింపు. ఈ ఖరీఫలో 1.43 కోట్ల మెట్రిక్ టన్నుల పంట వస్తుందని, ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల వరకు సన్నాలుంటాయని అంచనా.

అక్టోబరు నుంచి తెల్ల రేషన్ కార్డులను జారీ చేసి, దొడ్డు బియ్యాన్ని పంపిణీ చేయాలని నిర్ణయం. జనవరి నుంచి అన్ని రేషన్ కార్డులకూ సన్నబియ్యం.

**హైడ్రాకు బదలాయించే అధికారాలివే**

జీహెచ్‌ఎంసీ చట్టం 1955 ద్వారా ఆక్రమణలను పరిశీలించడం, నోటీసులు ఇవ్వడం, అక్రమ కట్టడాలను కూల్చివేయడం, అనుమతి లేని ప్రకటనలకు జరిమానాలు విధించడంపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ కలిగి ఉన్న అధికారాలు.. ఈ అంశాల మీదనే తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం ఆయా కార్పొరేషన్, మునిసిపాలిటీల కమిషనర్లకు ఉన్న అధికారాలను హైడ్రాకు బదలాయించారు. ఈ చట్టం ద్వారా హైడ్రా కమిషనర్‌కు సెక్షన్ 72 ప్రకారం మున్సిపాలిటీల మీద సూపర్‌వైజ్ చేసేందుకు అధికారిని నియమించే అధికారం సెక్షన్ 99 ప్రకారం హైడ్రా కమిషనర్, లేదా హైడ్రా ప్రతినిధికి సమాచారం తెలుసుకునే అధికారం, ప్రాంగణంలోకి ప్రవేశించే అధికారం

సెక్షన్ 178(1), (2) ప్రకారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారాలు, సెక్షన్ 186 ప్రకారం జలవనరుల సంరక్షణ, గ్రీనరీ స్థలాలు, వారసత్వ కట్టడాల సంరక్షణ అధికారాలు బదలాయించారు. హైదరాబాద్ మెట్రో వాటర్‌బోర్డు చట్టం 1989లోని సెక్షన్ 81 ప్రకారం ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువుల సంరక్షణ అధికారాలు, తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో చెరువుల సంరక్షణ కమిటీ ఏర్పాటుపై విశేష అధికారాలను కల్పించారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ సంరక్షణకు హైడ్రా కమిషనర్ చైర్మన్‌గా, కమిషన్ హెచ్‌ఎండీఏ కోచైర్మన్‌గా జీవోఎమ్మెస్ 129 జారీ చేశారు. హెచ్‌ఎండీఏ చట్టం 2008లోని 8, 23ఏ సెక్షన్ల కింద హెచ్‌ఎండీఏ కమిషనర్‌కు ఉన్న అధికారాలు తెలంగాణ భూ ఆదాయ చట్టంలోని 1317 ఎఫ్ ప్రకారం ఆక్రమణల తొలగింపు, ఆస్తుల సంరక్షణకు సంబంధించి కలెక్టర్, ఆర్డీవోలకు ఉన్న అధికారాలు తెలంగాణ జలవనరుల శాఖ చట్టం 1357ఎఫ్ ప్రకారం కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారికి ఉన్న అధికారాలు జీవోఎంఎస్ 67 ద్వారా 2002లో పట్టణాభివృద్ధి సంస్థలకు, ఎగ్జిక్యూటివ్ అధికారికి కల్పించిన అధికారాలు కల్పించారు. తెలంగాణ భూ ఆక్రమణ చట్టం 1905లో సెక్షన్లు 3, 6, 7, 7ఏ కింద జిల్లా కలెక్టర్, తహసీల్దారు, నాయబ్ తహసీల్దారుకు ఉన్న అధికారాలను ఇచ్చారు. వాల్టా చట్టం 2002, జీవో 168 ద్వారా తెలంగాణ బిల్డింగ్ నిబంధనలు, తెలంగాణ ఫైర్ సర్వీస్ చట్టం 1999లో ఉన్న అధికారాలు అప్పగించారు.

నియోజకవర్గాల్లో పనులకు బిల్లులు వెంటనే ఇవ్వండి'

నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు సకాలంలో మంజూరు కాకపోవడం పట్ల పలువురు మంత్రులు అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. క్యాబినెట్ భేటీలో ఎజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత.. సీఎం, మంత్రులు కొద్దిసేపు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా చిన్న చిన్న పనులకూ బిల్లుల కోసం తాము జోక్యం చేసుకోవాల్సి వస్తోందని కొందరు మంత్రులు సీఎం రేవంత్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో త్వరితగతిన బిల్లుల క్లియరెన్స్‌కు చర్యలు తీసుకుంటానని సీఎం వారికి చెప్పినట్లు సమాచాం. కాగా, అక్టోబరు మొదటి వారంలో మరోమారు మంత్రివర్గం సమావేశమయ్యే అవకాశం ఉంది. ఆ సమావేశంలో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపైనే చర్చించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

**'కాళేశ్వరానికి' లక్ష కోట్లు పెట్టి లక్ష ఎకరాలకూ నీరివ్వలేదు**

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా.. లక్ష ఎకరాలకు కూడా నీరివ్వలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం ఎస్‌ఎల్‌బీసీకి సవరించిన అంచనాల ప్రకారం... రూ.4,637 కోట్లను కేటాయించి, 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించబోతోందని చెప్పారు. కాళేశ్వరం లిఫ్టులకు చేసే వ్యయం మాదిరిగా.. ఎస్‌ఎల్‌బీసీకి పదే పదే ఖర్చు చేయాల్సిన అవసరం లేదని, పూర్తి గ్రావిటీతో నీటిని అందించవచ్చని తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎస్‌ఎల్‌బీసీపై అప్పటి సీఎం కేసీఆర్ చాలా వ్యంగ్యంగా మాట్లాడారని అన్నారు. కానీ, తాము 24 నెలల్లోనే దీనిని పూర్తిచేయబోతున్నామని చెప్పారు. ఫ్లోరైడ్ ప్రభావిత నల్లగొండ జిల్లాలో మిషన్ భగీరథ కింద నీరివ్వడానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.6 వేల కోట్లు వ్యయం చేస్తే.. అందులో రూ.4 వేల కోట్ల స్కామ్ జరిగిందని ఆరోపించారు. ఫ్లోరైడ్‌ను మాయం చేశానని కేసీఆర్ చెప్పుకొన్నారే తప్ప.. ఇప్పుడు ఇంకా పెరిగిందని తెలిపారు. ఎస్‌ఎల్‌బీసీ పూర్తయితే.. భూగర్భ జలాలు పెరిగి, ఫ్లోరైడ్ దూరమవుతుందన్నారు.

# టీటీడీ వ్యవహారంపై సిబిఐతో విచారణ జరపండి

-మొదటిపేజీ తరువాయి



పక్కన పెట్టి హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీవారి భక్త కోటిని, యావత్ ప్రపంచంలోని హిందువుల మనోభావాలను తీవ్రంగా కలిచి వేస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శ్రీవారి పవిత్రతను దెబ్బతీశారని, అన్యమత ప్రచారం జరుగుతోందని గతంలో ఫిర్యాదులు వచ్చినా గత పాలకులు పట్టించుకోలేదని మండిపడ్డారు. ఎర్రచందనం కొల్లగొడుతూ ఏడు కొండలవాడిని రెండు కొండలకే పరిమితం చేశారని చెప్పినా స్పందించలేదన్నారు.

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ లేఖ రాసారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. శ్రీవారి భక్త కోటిని, యావత్ ప్రపంచంలోని హిందువుల మనోభావాలను తీవ్రంగా కలిచి వేస్తోంది. శ్రీవారి పవిత్రతను దెబ్బతీశారని, అన్యమత ప్రచారం జరుగుతోందని గతంలో ఫిర్యాదులు వచ్చినా గత పాలకులు పట్టించుకోలేదు. ఎర్రచందనం కొల్లగొడుతూ ఏడు కొండలవాడిని రెండు కొండలకే పరిమితం చేశారని చెప్పినా స్పందించలేదు. 'జంతువుల కొవ్వును లడ్డూ ప్రసాదంలో వినియోగించారని మీరు(చంద్రబాబు) చేసిన వ్యాఖ్యలతో లడ్డూ ప్రసాదంలో కల్తీ నిజమేనని యావత్ హిందూ సమాజం భావిస్తోంది. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును వినియోగించడం అత్యంత నీచం. హిందూ ధర్మంపై దాడికి భారీ కుట్ర జరిగినట్లుగానే భావిస్తున్నామని అన్నారు.

లడ్డూ ప్రాముఖ్యతను తగ్గించడానికి, టీటీడీపై కోట్లాది మంది భక్తులకు ఉన్న విశ్వాసాన్ని సడలించేందుకు ఈ కుట్ర చేశారు. క్షమించరాని నేరానికి ఒడిగట్టారు. అన్యమతస్తులకు టీటీడీ పగ్గాలు అప్పగించడం, అన్యమతస్తులకు ఉద్యోగాల్లో అవకాశం కల్పించడంవల్లే ఈ దుస్థితి ఉన్నతస్థాయి వ్యక్తుల ప్రమేయం లేనిదే ఏళ్ల తరబడి ఈ కల్తీ దందా జరిగే అవకాశం లేదు. సీబీఐతో విచారణ జరిపిస్తేనే సమగ్ర దర్యాప్తు జరిగి వాస్తవాలు నిగ్గు తేలే అవకాశముందిఈ విషయంలో అంతిమ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజకీయ ప్రయోజనాలను పూర్తిగా పక్కనపెట్టి హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. తక్షణమే సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోండని కోరారు.

హిందూ ధార్మిక క్షేత్రంలో అన్యమత ప్రచారం కూడా పూర్తిగా నిషిద్ధం. దేవుడిపై నమ్మకం లేని నాస్తికులకు, అన్యమతస్తులకు టీటీడీ పగ్గాలు అప్పగించడంవల్లే తిరుమల కొండపై అన్యమత ప్రచారానికి ఆస్కారం ఏర్పడుతోంది. అన్యమతస్తులకు టీటీడీ పగ్గాలు అప్పగించకుండా, అన్యమతస్తులకు టీటీడీలో ఉద్యోగాలివ్వకుండా కఠినమైన చట్టాలు తీసుకురండి. తిరుమల కొండ పవిత్రతపై, లడ్డూ ప్రసాదాలపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయండని అయన లేఖలో పేర్కోన్నీరు.

దేవుడిపై నమ్మకం లేని నాస్తికులకు, అన్యమతస్తులకు టీటీడీ పగ్గాలు అప్పగించడంవల్లే తిరుమల కొండపై అన్యమత ప్రచారానికి ఆస్కారం ఏర్పడుతోందని బండి సంజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. తిరుమల కొండ పవిత్రతపై, లడ్డూ ప్రసాదాలపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని బండి సంజయ్ కోరారు.

## అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు

-మొదటిపేజీ తరువాయి




రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. చాలా రోజులుగా కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్త కార్డుల జారీ కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ కొద్దిరోజులుగా రేషన్ కార్డుల జారీకి సంబంధించి అధ్యయనం చేస్తోంది. ఇటీవలనే సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన నిబంధనలు, విధి విధానాలపై త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ప్రకటించింది. కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు జారీ చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 89.96 లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కొత్త రేషన్‌కార్డులు, హెల్త్ కార్డులు విడివిడిగా అందిస్తామని వెల్లడించారు. కొత్త రేషన్‌కార్డుల జారీపై తుది ప్రక్రియ నెలాఖరులోగా పూర్తి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు అందిస్తామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, హెల్త్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్త రేషన్ కార్డు విధివిధానాలు రూపొందిస్తున్నామన్నారు. వైట్ రేషన్ కార్డులకు ఎవరు అర్హులనేదానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నారనేదానిపై అధ్యయనం చేస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీకి నిబంధనలు ఎలా ఉండాలని రాజకీయ పార్టీలకు లేఖ రాశామన్నారు. కొన్ని పార్టీలు సూచనలు చేశాయన్నారు. ఇలా వచ్చిన సూచనలపై సమావేశంలో చర్చించామన్నారు. తెలంగాణలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ప్రస్తుతం రేషన్ కార్డులపై ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లలో కేవలం 49 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చిందన్నారు. అవి కూడా ఉప ఎన్నికలు వచ్చిన నియోజకవర్గాల్లో ఇచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్‌ఎస్ రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. సెప్టెంబర్ 21వ తేదీన మరోసారి కేబినెట్ సబ్ కమిటీ సమావేశం ఉంటుందన్నారు. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు.

## ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ అలైన్‌మెంట్‌పై కమిటీ!

**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణ భాగం నిర్మాణ పనులు ఊపందుకోనున్నాయి. రహదారి మార్గాన్ని (అలైన్‌మెంట్) ఖరారు చేసేందుకు గాను సర్కారు ఐఏఎస్ అధికారులతో కూడిన ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కన్వీనర్‌గా మరో 12 మంది అధికారులతో కమిటీని నియమించింది. దక్షిణ భాగం రహదారి అలైన్‌మెంట్‌తో పాటు ఔటర్ రింగు రోడ్డు నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వరకు నిర్మించ తలపెట్టిన రేడియల్ రోడ్ల అలైన్‌మెంట్లను తయారు చేసే బాధ్యతలను కూడా ఈ కమిటీకి అప్పగించింది. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం మంత్రివర్గ సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం రహదారి అలైన్‌మెంట్, భూసేకరణ, పరిహారానికి సంబంధించి ప్రభుత్వం ఐఏఎస్ అధికారి నేతృత్వంలో కమిటీని నియమించనుందన్న విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' ముందే చెప్పింది. ఈ మేరకు "రింగు'కు కమిటీ.. ఇరువైపులా ఐటీ" శీర్షికన శుక్రవారం కథనాన్ని ప్రచురించింది. దక్షిణ భాగం రోడ్డు కోసం సర్కారు నియమించనున్న కమిటీలో ఆర్‌అండ్‌బీ శాఖ అధికారి సహా వివిధ శాఖల అధికారులతో పాటు ఈ రహదారి నిర్మితమయ్యే జిల్లాల కలెక్టర్లు కూడా ఉన్నారు. అయితే ప్రస్తుతానికి అలైన్‌మెంట్ ఖరారు కోసమే కమిటీని ఏర్పాటు చేస్తున్నప్పటికీ రోడ్డు నిర్మాణానికి సేకరించే భూమి, చెల్లించాల్సిన పరిహారంపై కూడా కసరత్తు చేయనుంది. ప్రాథమికంగా రూపొందించిన మ్యాప్ ప్రకారం దక్షిణ భాగం నల్లగొండ జిల్లాలోని చౌటుప్పల్‌లో ప్రారంభమై సంగారెడ్డి జిల్లాలోని ఉత్తర భాగం రహదారికి అనుసంధానం కానుంది. ఇది దాదాపు 194 కి.మీ. ఉండనుంది. అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీని నియమించిన నేపథ్యంలో రహదారి మార్గంలో పలు మార్పులు చేర్పులు జరగనున్నట్లు తెలిసింది. అలైన్‌మెంట్‌తో పాటు ఈ రోడ్డుకు ఇరువైపులా ఐటీ, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు, తద్వారా కలిగే ప్రయోజనాలు, ఈ మార్గంలో ఐటీ, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలపైనా కమిటీ లోతుగా అధ్యయనం చేయనున్నట్లు సమాచారం. అలైన్‌మెంట్ ఖరారు అనంతరం ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణభాగం నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించనుంది.

## సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట

-మొదటిపేజీ తరువాయి

న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హెూంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది.

**రేవంత్‌కు కీలక సూచనలు**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. బెయిల్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన క్షమాపణలు చెప్పింది విధితమే. ఆ సందర్భంగా ప్రస్తావిస్తూ సుప్రీకోర్ట్ ఇవాళ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని సుప్రీంకోర్ట్ పేర్కొంది. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని ఈ సందర్భంగా హితబోధ చేసింది.

## కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా..?

-మొదటిపేజీ తరువాయి



నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. నేడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా..? అంటూ కాంగ్రెస్ సర్కార్‌ను కేటీఆర్ కడిగి పారేశారు.

**గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు..**

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందేంటి..? చేస్తున్నదేంటి..? 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు..? చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకు..? అధికారంలోకి రాగానే మాటతప్పడమెందుకు..? ఇది ముమ్మాటికీ మోసం.. నయవంచన.. తెలంగాణ రైతులు దేన్నైనా క్షమిస్తారు కానీ%ౖ%నమ్మించి ద్రోహం చేస్తే ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

**ప్రజాపాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు తప్పని తిప్పలు**

ప్రజాపాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు తిప్పలు తప్పడం లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యోగులపై కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ జీవోను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ సర్కార్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులను కుటుంబ సభ్యుల్లా చూసుకున్నారు. కానీ కాంగ్రెస్ సర్కార్ మాత్రం వైద్యానికి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మొండి వైఖరితో 20 లక్షల కుటుంబాలు ఇబ్బందుల్లో పడ్డాయని పేర్కొన్నారు. తక్షణం మా ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలు చేసి ఉద్యోగులకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో మరో మూడురోజులు వానలే

తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, మన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లిలో వర్షాలు కురుస్తాయని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్ సహా పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి.

## ఒకే వేదికపై రేవంత్, కేటీఆర్

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్.. మాటల తూటాలు ఎలా పేలుతాయో మనం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. వార్ వన్ సైడ్ కాదు.. టూ సైడ్.. అనేలా ఉంటాయి.. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సవాళ్లు ఎలా ఉంటాయో ఇంకా చెప్పాల్సిన పనే ఉండదు.. ప్రస్తుతం వాళ్లిద్దరి మధ్యనే మాటల యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతోంది.. ఏ విషయం పైనేనా.. వాళ్లిద్దరూ హోరాహోరీగా సవాళ్లు చేసుకుంటుంటారు.. ప్రస్తుతం కేటీఆర్, రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఒకరిపై ఒకరు విపరీతమైన భాషలో విరుచుపడుతున్నారు. ప్రతిరోజు ఇద్దరి మధ్య ట్వీట్ల వార్ కూడా నడుస్తుంది. అసెంబ్లీలోనూ అదే కొట్లాట.. రాజకీయంగానే అదే పొట్లాట.. రాజకీయంగా రెండు విభిన్న పార్టీలు రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు.. ఇటు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, అటు ప్రతిపక్ష పార్టీ నేతగా కేటీఆర్.. డైలీ ఏదో ఒక విషయంపై స్పందిస్తుంటారు. గతంలో కంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇద్దరి మధ్య తీవ్ర రాజకీయ యుద్ధం నడుస్తుంది. అలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు ఇద్దరూ.. ఒకే వేదికను పంచుకోనున్నారు.ఇదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతుంది. అదేంటి..? ఇద్దరూ ఒకే వేదికపై వస్తారా..? ఈ క్రమంలో ఇద్దరూ పలకరించుకుంటారా? ఒకరికొకరు షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటారా? అనేది అందరిలోనూ ఆసక్తి రేపుతోంది.. అయితే.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేసిఆర్ ఆసుపత్రిలో ఉండగా వెళ్లి పరామర్శించారు. ఆ సందర్భంలో కేటీఆర్ స్వయంగా ఆసుపత్రిలో దగ్గరుండి తీసుకెళ్లారు. ఇద్దరు ఆప్యాయంగానే మాట్లాడుకున్నారు. కానీ అప్పటికి ఇప్పటికీ పరిస్థితి వేరు.. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష పార్టీ సీపీఎం నిర్వహించే సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో ఇద్దరూ వేదికపై కనిపించనున్నారు.సెప్టెంబర్ 21న వామపక్ష దిగ్గజం, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ సీతారాం ఏచూరి సంస్మరణ సభ ఉంది. ఆయన తెలుగు వ్యక్తి కావడంతో హైదరాబాదులో ఆ పార్టీ సంస్మరణ సభను ఏర్పాటు చేసింది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఇటు సీఎం రేవంత్ రెడ్డిని అటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇద్దరినీ ఆహ్వానించారు. రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. సీతారాం ఏచూరి గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని ఇద్దరు కచ్చితంగా హాజరయ్యే అవకాశం ఉంది. ఒకే వేదికపై ఇద్దరు రాజకీయ బద్ద శత్రువులు కూర్చోనున్నారు. సమావేశం ఏదైనా ఇద్దరు ఒకరినొకరు ఎలా పలకరించుకుంటారు అనేది ఇప్పుడు అందరిలో ఆసక్తి నెలకొంది.

## 15 ఏళ్ల వాహనాలు దాటితే...
## వాహనాలు ఇక స్క్రాపే..

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** తెలంగాణలో 15ఏళ్లు దాటిన వాహనాలను తక్కు కింద మార్చేందుకు రంగం సిద్ధమవుతోంది. విపరీతమైన వాయు, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం 15 ఏళు దాటిన వాహనాలు తెలంగాణ 30 లక్షలకుపైగా ఉన్నాయి. అందులో ఒక్క గ్రేటర్ హైదరాబాద్ నుంచే 15 ఏళ్లు నిండిన 20 లక్షల వాహనాలు ఉన్నాయి. వాటిలో 17 లక్షల బైకులు, 3.5 లక్షల కార్లతో పాటు లక్ష గూడ్స్ క్యారేజీలు, 20,000 ఆటోలు ఉన్నాయి,2025, జనవరి ఒకటవ తేదీ నుంచి ప్రమాదకరమైన మరియు కాలుష్యకారక వాహనాలను స్క్రాప్‌కు పంపాలని నిర్ణయించింది. 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వాహనాలు....అవసరమైన ఫిట్‌నెస్ పరీక్షల్లో ఫెయిల్ అయితే... ఆ వాహనాలకు ఇకపై రిజిస్ట్రేషన్ చేయరు. రోడ్లపై తిరిగేందుకు ఆ వాహనాలకు అనుమతి ఉండదు. వెహికల్ ఫిట్‌నెస్ పరీక్షలో పాసయితే... గ్రీన్ ట్యాక్స్ చెల్లించి... మూడు నుంచి ఐదేళ్లు అదనంగా నడుపుకోవచ్చు. ఫిట్‌నెస్ టెస్ట్‌లో ఫెయిల్ అయిన వాహనాలు మాత్రం స్క్రాప్‌కే. అలా కాదని... ఆ వాహనాలను రోడ్డెక్కిస్తే... అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు.తెలంగాణలో ప్రస్తుతం 15ఏళు పైబడిన వాహనాలు 30లక్షలకుపైగా ఉన్నాయి. అందులో గ్రేటర్ హైదరాబాద్‌లోనే 20లక్షలకుపైగా వాహనాలు ఉన్నాయి. వాటిలో 15 లక్షలు బైక్‌లు కాగా.. మూడున్నర లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు, 20వేల ఆటో రిక్షాలు ఉన్నాయి. రవాణా శాఖ ఇప్పటికే స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేసి... ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. ప్రస్తుతం ఢిల్లీలో మాత్రమే 15ఏళ్లు దాటిన వాహనాలను రోడ్లపైకి అనుమతించడంలేదు. అయితే.. కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌తో పాటు అనే రాష్ట్రాలు తెలంగాణ తరహాలోనే త్వరలోనే ఈ విధానాన్ని అమలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నాయి. దాదాపు వెయ్యి ఆర్టీసీ బస్సులు స్క్రాప్‌కు వెళ్లాల్సిన కేటగరిలో ఉన్నాయి. అంతేకాదు... దాదాపు 2వేల స్కూల్ బస్సులు కూడా 15ఏళ్లు పైబడినవే. అందుకే.. తెలంగాణ ప్రభుత్వం పాత వాహనాల స్క్రాపింగ్‌ను ప్రోత్సహించేందుకు పన్ను రాయితీని పరిశీలిస్తోంది. పాత వాహనాలు తక్కుకు ఇచ్చేసి.. కొత్త వాహనాలను కొనుగోలు చేసే క్రమంలో... మోటారు వాహనాల పన్నుపై 10 శాతం నుంచి 15 శాతం వరకు రాయితీని అందించాలని కూడా భావిస్తోంది తెలంగాణ ప్రభుత్వం.స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను ఇప్పటికే సమర్పించామని... రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఆమోదించే అవకాశం ఉందని అంటోంది రవాణా శాఖ. ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత... ఈ విధానం అమల్లోకి వస్తుందని. వాహన స్క్రాపింగ్ ప్రారంభమవుతుందని ట్రాన్స్‌పోర్ట్ అధికారులు చెప్తున్నారు. వాహనాల స్క్రాపింగ్ కోసం ఇప్పటికే మూడు కంపెనీలు ముందుకొచ్చాయన్నారు. కాలుష్య కారకమైన వాహనాలను, రోడ్డుపై నడిపేందుకు అర్హత లేని వాహనాలను తొలగించడమే తమ లక్ష్యమని అంటున్నారు ట్రాన్స్‌పోర్ట్ అధికారులు.ప్రభుత్వ శాఖలోని 15ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సున వాహనాలకు సంబంధించి ఖీం శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ ఆటో, మోటర్ వెల్ఫేర్ యూనియన్ డిమాండ్ చేస్తోంది. జీహెచ్ఎంసీలో ఆటో టిప్పర్లు, అంబులెన్సులు, ఫైరింజన్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రభుత్వ వాహనాలు పొగను వెదజల్లుతూ రోడ్లపై తిరుగుతున్నాయి. 15ఏళ్ల దాటిన ప్రైవేట్ వాహనాలను రద్దు చేసినట్టే... ప్రభుత్వ వాహనాలను కూడా స్క్రాప్‌కు పంపాలని కోరుతున్నారు.15ఏళ్లు దాటిన వాహనాలతో రోడ్డుప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రిత్వ శాఖ చెప్తోంది. 2022లో... 15 ఏళ్లు దాటిన వాహనాల వల్ల... రాష్ట్రంలో 1306 ప్రమాదాలు జరిగాయని తెలిపింది. ఆ ప్రమాదాల్లో 418 మంది మరణించగా... 1100 మందికిపైగా గాయపడ్డారని నివేదిక ఇచ్చింది. పాత ఆటోమొబైల్స్.. ముఖ్యంగా 15ఏళ్లు పైబడిన వాహనాల్లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుంటాయని రోడ్ సేఫ్టీ అధికారులు చెప్తున్నారు. బ్రేక్ ఫెయిలవడం వంటివి ఎక్కువగా జరుగుతాయంటున్నారు. అంతేకాదు క్లచ్‌లు కూడా గట్టిగా మారతాయి, గేర్లు మార్చడం కష్టంగా మారుతుంది. అలాంటప్పుడు... వాహనం ఆగిపోతుంది. లేదా వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కనుక... వీలైనంత వరకు కాలం చెల్లిన వాహనాలు నడకపకపోవడమే ఉత్తమం అంటున్నారు రోడ్ సేఫ్టీ నిపుణులు.

## సీపీఎస్ కోసం ఉద్యోగుల ఒత్తిడి

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీమ్ విధానం.. ప్రభుత్వ ఉద్యోగుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేసిందనే వాదనలు ఉన్నాయి. సుదీర్ఘ కాలం పాటు పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన తరువాత.. వారికి రావాల్సిన భృతి అందటం ప్రశ్నార్థకంగా మారింది. 2004 సెప్టెంబర్ 1 నుంచి కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన సీపీఎస్ విధానాన్ని ఉపాధ్యాయ ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. ఈ విధానం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి.. అమలు బాధ్యతను ఇచ్చికంగా రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలివేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. జీవో ఎంఎస్ నెంబర్ 653, 654, 655 ద్వారా అమలు చేశారు. 2014లో తెలంగాణ ఏర్పడిన తరువాత.. కేంద్రం తెలంగాణ ప్రభుత్వాన్ని తమ నిర్ణయాన్ని అడిగింది. అప్పుడు కేసీఆర్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 28 ద్వారా సీపీఎస్ అమలుకు ఓకే చెప్పారు.ఉద్యోగి మూల వేతనం నుంచి 10 శాతాన్ని తీసుకొని.. మ్యాచింగ్ గ్రాంటుగా ప్రభుత్వం మరో 14 శాతం కలిపి.. ఈ మొత్తాన్ని షేర్ మార్కెట్లో పెడుతుంది. ఉద్యోగి పదవి విరమణ పొందిన తరువాత అప్పటి వరకు షేర్ మార్కెట్లో తన ప్రాన్ నెంబర్ పై ఉన్న మొత్తం నుంచి 60 శాతం నగదుగా చేతికి అందించే వీలు ఉంటుంది.

## వంపుగూడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్ర..





**అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహణ**

**(శుభ తెలంగాణ/కాప్రా)** కాప్రా డివిజన్ లోని వంపుగూడ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్ర ఎంతో వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది.గణేష్ ఉత్సవాల సందర్భంలో,మండపం వద్ద ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలు విశేష భక్తితో సాగాయి.గణపతి బప్పా మోరయా అంటూ భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మండపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విభిన్న అలంకరణలతో,సుదర్శన రూపంలో గణనాథుడు భక్తులను ఆకర్షించారని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వంపుగూడ కాలనీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.కృష్ణ మాట్లాడుతూ,ఈ మండపంలో గణపతి ఉత్సవం ప్రతి సంవత్సరం ఎంతో ఆధ్యాత్మికతతో నిర్వహిస్తారని తెలిపారు.ఈ ఏడాది గణేష్ మండపంలో వినాయకులను ప్రత్యేకంగా అలంకరించారని,వివిధ పూలతో చేసిన అలంకరణలు,తీర్చిదిద్దిన గణపతి విగ్రహం భక్తులను కట్టిపడేసేలా ఉందని వారు అన్నారు.అలాగే విగ్రహ దాత కావాలి నరేష్ యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మండపానికి దారి తీసే వీధులు విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తాబయ్యాయని,ప్రతి రాత్రి ప్రత్యేక పూజలు,హారతులు నిర్వహించి,భక్తులకు ప్రసాద వితరణ జరుగుతుందని వారు పేర్కొన్నారు. గణేష్ శోభాయాత్రలో భాగంగా పెద్ద సంఖ్యలో యువత పాల్గొని,వినాయకుడి విగ్రహాన్ని శోభాయాత్రలో తీసుకెళ్తూ,భక్తుల చేతుల్లో పూల హారాలు,అగరబత్తులు ఆపాదించి ఘనంగా పూజలు జరిపారు.గణపతి బప్పా మోరయా నినాదాలతో మారుమోగిన వాతావరణం భక్తి శ్రద్ధలతో నిండి,అందరూ ఉత్సవం ఆనందంగా జరుపుకున్నారు.అలాగే పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ,గణపతి ఉత్సవం వంపుగూడలో ప్రత్యేకంగా నిర్వహించబడుతున్నదని,యూత్ అసోసియేషన్ సేవలు ఎంతో ప్రసంశనీయమని వారు కొనియాడారు. ఈ విధంగా గణేష్ మండపం వంపుగూడలో భక్తులకు పవిత్ర ఆధ్యాత్మికతను అందించడానికి ప్రతీ సంవత్సరం ఆహ్వానిస్తోంది. అలాగే శోభాయాత్ర ముగింపు కార్యక్రమంలో గణపతి విగ్రహాన్ని ఊరేగిస్తూ,గణపతి బప్పా మోరియా అంటూ భక్తులు ఉత్సాహంగా నినాదాలు చేశారు.ఈ శోభాయాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగింది.భక్తులు తమ ఇళ్ల ముందు గణపతికి పూజలు చేసి,పూలదండలు సమర్పించారు.గ్రామ ప్రజలతోపాటు పిల్లలు,యువకులు,మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా మార్చారు. ఈ వేడుకలో వంపుగూడ కాలనీ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎల్.కిషోర్,సభ్యులు హరీష్, పి.కృష్ణ,మధు, వినయ్,పవన్, సన్నీ,రవీందర్,స్థానిక నాయకులు,మహిళా సంఘాలు, మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుకారం గేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అడ్డగుట్టలో వ్యక్తి అదృశ్యం

**కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన తుకారం గేట్ పోలీసులు...**

**(శుభ తెలంగాణ/హైదరాబాద్):** సికింద్రాబాద్ పరిధిలోని అడ్డగుట్ట లోహియా నగర్‌లో 33 ఏళ్ల జి. సురేందర్ అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు.ఈ ఘటనపై అతని భార్య ఎం.అంజలి,తుకారం గేట్ పోలీస్ స్టేషన్‌లో 20 సెప్టెంబర్ 2024 శుక్రవారం నాడు ఫిర్యాదు చేసింది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ కేసు క్రైమ్ నంబర్ 256/2024 యు/హెచ్ మాన్ మిస్సింగ్‌గా నమోదు చేసిన ఎస్ఐ పి. కిరణ్ కుమార్ రెడ్డి విచారణ చేపట్టారు.

**వివరాల్లోకి వెళ్తే 27 ఏళ్ల ఎం.అంజలి,గృహిణి,** అడ్డగుట్ట లో 10-3-109/44%దీ%, లోహియా నగర్‌లో నివాసం ఉంటుంది. ఆమె తన భర్త జి.సురేందర్ ఆచూకీ కోసం పోలీసులను ఆశ్రయించింది.అంజలి ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం,సెప్టెంబర్ 19వ తేదీ రాత్రి 9:30 గంటలకు సురేందర్ మద్యం తాగి ఇంటికి చేరుకున్నాడు. అంజలి,అతనిని మద్యం తాగి రావడంపై ప్రశ్నించగా,సురేందర్ కోపంతో ఆమెపై దాడి చేశాడు.ఆ తర్వాత రాత్రి నిద్రించిన వారు,మరుసటి రోజు ఉదయం 8 గంటలకు,ఆమె మళ్లీ అతనిని అదే విషయంపై ప్రశ్నించగా,సురేందర్ ఫోన్‌ను ఇంట్లో వదిలి,తన బైక్ (టీ ఎస్ 10 ఈ ఎక్స్2467)పై వెళ్లిపోయాడు. అంజలి,కుటుంబ సభ్యులు,బంధువులతో కలిసి పరిసర ప్రాంతాల్లో సురేందర్ కోసం వెతికిన,అతని ఆచూకీ కనిపించలేదు.దీంతో,ఆమె పోలీసులను ఆశ్రయించి తన భర్త ఆచూకీ తెలపాలని కోరింది.

**అదృశ్యమైన వ్యక్తి వివరాలు**

పేరు జి.సురేందర్,
వయసు 33 సంవత్సరాలు,ఉద్యోగం ప్రైవేట్ ఉద్యోగి (మానసిక వైద్యశాలలో హౌస్‌కీపింగ్,బోయెన్‌పల్లి)ఎత్తు 5.2 అంగుళాలు,రంగు మామూలు చామంచాయ,
జుట్టు నలుపు,ధరిస్తున్న దుస్తులు బ్లూ షర్ట్ మరియు ప్యాంట్,తెలిసిన భాషలు తెలుగు,హిందీ.జి.సురేందర్ ఆచూకీ కోసం విస్తృతంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు.అతని ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా తక్షణమే తుకారం గేట్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణ ఉద్యమ ఆదిగురువు కొండా లక్ష్మణ్

భారత స్వాతంత్ర్య పోరాటంలో, ముల్కీ ఉద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాటంలో , తెలంగాణ 1969 నాటి తొలి, ఇటీవలి మలి దశ ఉద్యమాలలో కీలక పాత్రలు వహించిన, జీవితాంతం తెలంగాణ సమస్యలపై పోరాటం చేసిన తెలంగాణ పక్షపాతి దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ. ఏక కాలంలో నాలుగు భిన్నమైన, అంతర్గత సంబంధం కలిగి ఉన్న ప్రజాఉద్యమాలతో ఆయన జీవితం ముడివడి ఉన్నదని చెప్పడం సముచితం. అవి వరుసగా నిజాం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన కులాల ఉద్యమం, చేనేత సహకారోద్యమం, ప్రత్యేక తెలంగాణోద్యమం. వాస్తవానికి తెలంగాణ ఉద్యమానికి ఆయన ఆది గురువు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర వితం ముడివడి ఉన్నదని చెప్పడం సముచితం. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా తృణ ప్రాయంగా త్యజించిన త్యాగశీలి. తెలంగాణ వాసుల కష్టాలు తీరాలంటే, ప్రత్యేక రాష్ట్ర సాధన తప్ప వేరే మార్గం లేదని భావించి, అందుకు వివిధ మార్గాలలో నిరసన స్వరాలు వినిపించాడు. అలనాటి నిజాం సంస్థానంలో ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న కొండా లక్ష్మణ్ జన్మించాడు. చిన్నతనాన తల్లిని కోల్పోగా, ప్రాథమిక విద్య ఆసిఫా బాద్ లో, హైదరాబాద్ లో న్యాయ శాస్త్ర విద్య పూర్తి చేసి, 1948లో న్యాయ వాద వృత్తి చేపట్టాడు. ఆనాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన వారి పక్షాన కేసులను వాదించి, గెలిపించే వాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన , దేశంలోని అంతర్భాగమైన నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ, నిజాం నిత్య అకృత్యాలకు లోనైన దుస్థితిలో తెలంగాణ విమోచనోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడు. 1947 డిసెంబర్ 4న నిజాం ప్రభువు పై బాంబులు విసిరిన నారాయణరావు పవార్ బృందంలో కొండా లక్ష్మణ్ కూడా నిందితుడే. కొంతకాలం అజ్ఞాతుడుగా ఉన్నాడు. నిజాం నిరంకుశ పాలన పై నిప్పుల వర్షం కురిపిస్తూ, ఆయన పాలన అంతానికి, తిరుగుబాటు బావుటా ఎగురవేసి, తొలుదొలుత వ్యూహ రచన చేసింది బాపూజీయే. 1952 లో తొలిసారి ఆసిఫాబాద్ శాసనసభ కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించి, శాసనసభలో అడుగు పెట్టాడు. 1957లో చిన్న కొండూరు నుండి గెలుపొంది శాసనసన డిప్యూటీ స్పీకర్ గా బాధ్యతలు స్వీకరించాడు. 1962లో స్వల్ప తేడాతో ఓటమి పాలైనా, ప్రత్యర్థి ఆక్రమాలతో గెలిచారని కేసు పెట్టి, విజయం సాధించాడు.



1967లో భువనగిరి నుండి గెలిచాడు.1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్‌గా, అనంతరం దామోదరం సంజీవయ్య క్యాబినేట్‌లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తర్వాత సీఎం పదవికోసం పీవీ నరసింహారావుతో పోటీ పడ్డాడు. సీఎం పదవి దక్కనందుకు గవర్నర్‌గా నియమిస్తామని నాటి ప్రధాని ఇందిరాగాంధీ పిలిచి చెపితే, సున్నితంగా తిరస్కరించాడు. కాసు బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిత్వ ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా ఉంటూ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ పక్షపాతిగా ఉద్యమ ఉధృతి కోసం రాజీనామా చేశాడు. 1969 మార్చి 27న తన రాజీనామాను ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డికి అందజేసిండు. దాన్ని ఆమోదిస్తున్నట్లు సీఎం ప్రకటించిండు. ఈ రాజీనామా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఒక చారిత్రక మలుపు తిప్పిందని చెప్పవచ్చు. 1972లో భువనగిరి నుండి విజయం కైవసం చేసుకున్నాడు. 1973 లో పాములపర్తి వేంకట నరసింహారావు తదనంతరం ముఖ్యమంత్రి అయ్యే అవకాశం గడప తొక్కిన , ఇందిరా గాంధీ ఒప్పుకున్నా, నాటి హెూం మంత్రి ఉమా శంకర్ దీక్షిత్ పట్టు వల్ల వెంగళరావు కు ముఖ్య మంత్రి అయ్యే ఛాన్స్ దొరికింది. 1958లో హుస్సేన్ సాగర్ తీరాన భూమి కొనుక్కుని జలదృశ్యం నిర్మించు కోగా, 2002 లో చంద్రబాబు ప్రభుత్వం దాన్ని నేలమట్టం చేయించగా , కోర్టు కెళ్ళి తనకు అనుకూల తీర్పు పొందాడు. చివరకు 97వ సంవత్సరంలో 2012 సెప్టెంబర్ 21న మరణించగా , జలదృశ్యం లోనే అంత్య క్రియలు జరిగాయి. 1952లో ముల్కీ ఉద్యమంతో తెలంగాణ కోసం పోరాటం ప్రారంభించి, ప్రత్యేక రాష్ట్రం కోసం తొలి రాజీనామా చేసి, 97 ఏళ్ల పండు ముదుసలి వయసులో, ఎముకలు కొరికిన చలిని లెక్క చేయక ఢిల్లీలో దీక్ష చేసి, గాంధీ మార్గంలో శాంతియుత పోరాటాన్ని ఎంచుకుని, బాపూజీ గా పిలువబడే కొండా లక్ష్మణ్, తన ఆస్తులను , జీవితాన్ని ధారబోసి, కొండంత గొప్ప వ్యక్తిత్వం, నిబద్ధత కలిగిన రాజకీయ ఆదర్శ నేతగా గుర్తింపు నొందాడు. 2000లో మలి దశ ఉద్యమం ప్రారంభించిన కేసీఆర్‌ను ప్రోత్సహించడమే కాదు సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న తన నివాస బంగ్లా జలదృశ్యంను టీఆర్ఎస్ ప్రధాన కార్యాలయానికి ఇచ్చారు. ఇక్కడే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. నాటి నుంచి అశోక్ నగర్‌లోని అద్దె ఇంటిలోనే కొండా లక్ష్మణ్ బాపూజీ నివసించాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస ఉన్నంత వరకు చిత్తశుద్ధితో కృషి చేసి, మూడు తరాల వారధి ఉన్న తెలంగాణ రాష్ట్ర అలు పెరుగని, అవిశ్రాంత పోరాట యోధుడు బాపూజీ తెలంగాణ ప్రజానీకానికి ప్రాతఃస్మరణీయుడు.

# నిలిచిపోయిన ఈ సేవలు

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల్లో పది రోజులుగా సేవలు స్తంభించిపోయాయి. దీంతో ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు, ఉద్యోగాల కోసం దరఖాస్తు చేయాల్సిన వారికి సకాలంలో సర్టిఫికెట్లు లభించక తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్ర డాటా సెంటర్‌లో సాంకేతిక సమస్య కారణంగా ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు చెప్తున్నారు. డిజిటల్ తెలంగాణలో భాగంగా వివిధ రకాల ప్రభుత్వ సేవలను మీసేవ, ఈసేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్నది. 38 ప్రభుత్వ శాఖలకు చెందిన 200 వరకు సేవలు 2,856 మీసేవ కేంద్రాల ద్వారా అందుబాటులో ఉన్నాయి. ఇందులో రెవెన్యూశాఖ నుంచి విద్యార్థులు, ఉద్యోగార్థులు పొందాల్సిన కులం, ఆదాయం, ఈడబ్ల్యూఎస్ తదితర సర్టిఫికెట్లు అతి ప్రధానమైనవి.ప్రస్తుతం పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎంట్రన్స్ ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. డిగ్రీ పూర్తిచేసినవారు వివిధ ప్రవేశ పరీక్షలకు హాజరు కావాలన్నా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఇవి ఎంతో అవసరం. ఆర్‌ఆర్‌బీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నుంచి వెలువడే పలు నోటిఫికేషన్లు, వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల అప్రెంటిషిప్ గడువు కూడా ఈ మధ్యనే ముగిసింది. కులం, ఆదా యం తదితర సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకుంటే వారికి ఫీజుల్లో రాయితీ లభించడమే కాకుండా రిజర్వేషన్ వర్తిస్తుంది. పది రోజులుగా మీసేవ కేంద్రాల్లో సేవలు నిలిచిపోవడంతో వీటికి దరఖాస్తు చేసుకున్న వేలాదిమంది అభ్యర్థులు నష్టపోతున్నారు.టీజీఐసెట్-2024 తుది విడుత కౌన్సెలింగ్ శుక్రవారం నుంచి ప్రారంభమైంది.




ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను టీజీఐసెట్ అడ్మిషన్ల కన్వీనర్ ఇప్పటికే విడుదల చేశారు. సెప్టెంబర్ 20, 21 తేదీల్లో రిజిస్ట్రేషన్‌తోపాటు ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరగనుంది. ఇక సెప్టెంబర్ 21, 22 తేదీల్లో వెబ్ ఆప్షన్లను ఎంచుకోవాలి. సెప్టెంబర్ 22వ తేదీన ఆప్షన్లను ఫ్రీజింగ్ చేసుకోవాలి. సెప్టెంబర్ 25వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. సెప్టెంబర్ 25, 27 తేదీల్లో ఫీజును చెల్లించి సెప్టెంబర్ 28 తేదీ లోపు ఆయా కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఇదంతా పూర్తైతే సెప్టెంబర్ 27న స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి మార్గదర్శకాలు విడుదలవుతాయి. ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో మిగిలిన 4,448 సీట్లను తుది విడత కౌన్సెలింగ్‌లో భర్తీ చేయనున్నారు.

# అంగన్వాడీల ద్వారా చిన్నారులకు మనోవికాసం

**కరీంనగర్ , శుభ తెలంగాణ :** ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం సభ, పోషణ మాసోత్సవం కార్యక్రమాల్లో భాగంగా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ కు ధీటుగా అంగన్వాడీలో చక్కటి భోధన ఉంటుందని, అందుకు పెద్ద పాపయ్యపల్లి అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శమని తెలిపారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఖరీదుతో కూడిన స్కానింగ్ వంటివి ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాతృ మరణాలు పరిశీలిస్తే సమయం ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితి గురించి స్థానిక ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడి, ఏఎన్ఎం సిబ్బందికి ఎక్కువగా అవగాహన ఉంటుందని, వారి సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావడం మంచిదని సూచించారు. ప్రతి మంగళ, గురువారాల్లో ఆరోగ్యం మహిళ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మూడు నెలలకు ఒకసారి మహిళలు తప్పక ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమం పై ప్రజలకు అవగాహన ఉండాలనే ఉద్దేశంతో



ప్రతి గ్రామంలో శుక్రవారం శుభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడి సిబ్బంది గ్రామంలోని పిల్లలందరికీ సమయం ప్రకారం టీకాలు వేయించేలా చూడాలని ఆదేశించారు. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్న శుక్రవారం సభలో ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.అనంతరం గర్భిణీలకు సీమంతం చేసిన కలెక్టర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రవి, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, సిడిపిఓ సుగుణ, తహసిల్దార్, ఎంపీడీవో పాల్గొన్నారు.

## కన్హాలో యువ సమ్మేళనం

**ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి మాన్సుక్ మాండవీయ**

**రంగారెడ్డి, శుభ తెలంగాణ :** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనం లో 3 రోజుల పాటు జరగనున్న యువ సమ్మేళనం ఈ రోజు ప్రారంభం అయ్యింది. ఈ సమ్మేళనానికి కన్హా శాంతివనం డైరెక్టర్ దాజి తో పాటు దేశ విదేశాల నుండి యువ క్రీడాకారులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర క్రీడలు, యువజన శాఖ మంత్రి మాన్సుక్ మాండవీయ మాట్లాడుతూ... ఇక్కడికి వచ్చిన యువ క్రీడాకారులు 3 రోజుల పాటు తమ జీవితం ఒక కొత్త అనుభూతిని పొందుతరన్నారు. మనం జీవితం లో ఉన్నంత శిఖరాలకు చేరుకోవాలంటే ముందు మనసు నిర్మలంగా ఉంచుకోవాలన్నారు. ధ్యానం ద్వారా మనసు, శరీరం నిర్మలంగా తయారవుతుందని, తద్వారా మనం చేరదాల్చిన గమ్యాన్ని సులువుగా చేరుకోవచ్చ న్నారు. సక్సెస్ కు పెద్ద వారు చిన్న వారు అని ఉండదని జీవితం లో సక్సెస్ కావాలంటే ఎవరైనా కష్టపడటం వల్లే సాధ్యమన్నారు. జీవితంలో సఫలత చెందాలంటే గతం లో సఫలత చెందిన పెద్దలను ఫాలో అవ్వాలన్నారు. వారి జీవిత చరిత్రలను తెలుసుకోవలన్నారు.

## ఎంపీ రఘునందన్ రావుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్ :** మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది సుమోటో క్రిమినల్ కోర్టు ధిక్కరణ పిటిషన్‌గా సీజే ధర్మాసనం పరిగణలోకి తీసుకుంది.న్యాయవ్యవస్థపై అను చిత వ్యాఖ్యలు చేశారంటూ సీజేకు హైకోర్టు న్యాయమూర్తి లేఖ రాశారు. ఎన్‌కన్వెన్షన్ కూల్చివేతపై హైకోర్టు ఇచ్చిన స్టే పై రఘునందన్ వ్యాఖ్యలు చేశారని న్యాయమూర్తి తెలిపారు.ఆగస్టు 24న రఘునందన్ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేసి న్యాయవ్యవస్థకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారని న్యాయమూర్తి వెల్లడించారు. న్యాయవ్యవస్థను రఘునందన్ రావు అగౌరవ పరిచారని న్యాయమూర్తి లేఖలో పేర్కొన్నారు. ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల న్యాయస్థానం ప్రతిష్ట మసక బారుతోందని న్యాయమూర్తి లేఖలో వివరించారు.

# ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్‌కు పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, శుభ తెలంగాణ :** జిల్లాలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నిర్దేశించిన 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి మండలాల వారీగా పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన జిల్లాలో మొత్తం 8569 వ్యాపార యూనిట్ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3791 యూనిట్ల ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాడి పశువులు, మీ సేవా కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, పౌల్ట్రీ, ఆహార శుద్ధి కేంద్రాలు, సోషల్ మొబిలైజేషన్ మొదల గు రంగాలలో మహిళలు వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సలహాలు ఇతర సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 2156 కుటీర పరిశ్రమలు, 6 ఆహార శుద్ధి కేంద్రాలు, 141 పౌల్ట్రీ యూనిట్లు, 4 పౌల్ట్రీ మదర్ యూనిట్లు, 1484 సోషల్ మొబిలైజేషన్ యూనిట్ల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అమ్మ క్యాంటీన్లు, మీసేవ కేంద్రాలు, పాడి పశువుల యూనిట్లు మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన బ్యాంకు లింకేజ్ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు. మహిళా సంఘాల ఎన్.పి.ఏ 1.5 శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవిందర్ రాథోడ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవికుమా ర్, డిపిఎం, ఏపిఎం లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కారులో మంటలు.. ఒకరికి గాయాలు

**నల్గోండ, శుభ తెలంగాణ :** నల్లగొండ జిల్లా పరిధిలోని మాడుగులపల్లి టోల్ ప్లాజా సమీపంలో మారుతీ స్విఫ్ట్ డిజైర్ కారులో మంటలు చెలరేగాయి. కారు బ్యాటరీలో సమస్యతో కారు ఆగిపోగా అందులో ప్రయాణిస్తున్న వ్యక్తి నిద్రమత్తులో ఉండిపోయారు. ఈ క్రమంలో ఒక్కసారిగా బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ తో మంటలు అంటుకుంది. క్షణాల్లోనే కారు మొత్తం తగలపడి పోయింది. రోడ్డు మీద వెళ్తున్న ప్రయాణికులు, స్థానికులు కలిసి . కారు అద్దాలు ధ్వంసం చేసి నిద్రపోతున్న వ్యక్తిని ప్రాణాలతో కాపాడారు. అప్పటికే కారులో నిద్రపోతున్న వ్యక్తికి ముఖం, చర్మం కాలిన గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. .

## పీసీ ఘోష్ కమిషన్ బహిరంగ విచారణ

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ ఏం తేల్చింది? కమిషన్ విచారణ ఎంతవరకు వచ్చింది? ఇంకా విచారణ ఎన్నిరోజులు పట్టే అవకాశముంది? ప్రస్తుతం బహిరంగ విచారణ జరుగుతుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ బహిరంగ విచారణ మొదలుపెట్టింది. తొలిరోజు శుక్రవారం ఏడుగురు సీఈ స్థాయి ఇంజనీర్లు, రీసెర్చ్ ఇంజనీర్లు, అడ్మినిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు.మోడల్ స్టడీస్ కండక్ట్ చేశారా లేదా అని రీసెర్చ్ ఇంజనీర్లను కమిషన్ ప్రశ్నించింది. నిర్మాణానికి ముందు, మధ్య, ఆ తర్వాత మోడల్స్ చేపట్టినట్టు తెలిపారు. మోడల్ స్టడీస్ పూర్తి కాకముందు నిర్మాణం మొదలైనట్టు అంగీకరించారు. ప్రాజెక్టు డ్యామేజ్ వెనుక నీళ్లను స్టోరేజ్ చేయడమే కారణమని ప్రస్తావించారు.ముఖ్యంగా వరదలు వచ్చినప్పుడు గేట్లను ఎత్తకుండా ఫీల్డ్ అధికారులునిర్లక్ష్యం వహించడమే దీనికి కారణంగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. మోడల్ స్టడీస్ తర్వాత పలు రకాల మార్పులు చేయడానికి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు గుర్తు చేశారట. నీటిని స్టోరేజ్ చేయాలని ఎవరు ఆదేశాలు ఇచ్చారని గుచ్చిగుచ్చి ప్రశ్నించింది కమిషన్. నిబంధనల ప్రకారమే పని చేశామని ఇంజనీర్లు అన్నట్లు తెలుస్తోంది.2016 నుంచి 2023 వరకు మోడల్ స్టడీస్ చేసినట్టు రీసెర్చ్ ఇంజనీర్లు తెలిపారట. కమిషన్ అడిగిన కొన్ని ప్రశ్నలకు అధికారులు తడబడినట్లు అంతర్గత సమాచారం. దానికి సంబంధించి కొన్ని డీటేల్స్ ముందు పెట్టినట్టు తెలుస్తోంది. కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్రఘోష్ ఒకొక్కరిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. గత నెలలో 15 మందిని విచారించింది కమిషన్, అఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరిపై కమిషన్ విచారణ జరుపుతోంది.

## నీట్ కౌన్సెలింగ్ విద్యార్థులకు ఊరట

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** నీట్ కౌన్సెలింగ్ లో స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట లభించింది. స్థానిక విషయమై హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు 'నీట్' కౌన్సెలింగ్ కి హాజరయ్యేందుకు తెలంగాణ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కౌన్సెలింగ్ సమయం అతి తక్కువగా మార్కులు ఉండటంతో ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సుప్రీంకోర్టుకు చెప్పింది. పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపారు. విచారణ సందర్భంగా ఈ ఒక్కసారికి హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు అవకాశం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ధర్మాసనానికి చెప్పారు. స్థానికతను నిర్ధారిస్తూ నాలుగు రాజ్యాంగ ధర్మాసనం తీర్పులు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. అన్ని తీర్పులు స్పష్టంగా ఉన్నా మళ్ళీ కోర్టును ఆశ్రయించారని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ వాదనలతో విద్యార్థుల తరపు న్యాయవాది విభేదించారు. కేవలం రెండు, మూడు సంవత్సరాలు చదువుల కోసం రాష్ట్రానికి దూరంగా ఉంటే స్థానికత దూరం చేయకూడదని విద్యార్థుల తరపు న్యాయవాది తెలిపారు. కేసు మెరిట్స్‌లోకి వెళ్లే సమయం ఇప్పుడు లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం చెప్పాలని సీజేఐ కోరారు.విద్యార్థుల భవిష్యత్, ప్రస్తుత సమయాభావం కారణంగా ఈ ఒక్కసారికి మినహాయింపు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినందున హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు నీట్ కౌన్సెలింగ్ కి హారయ్యేందుకు అవకాశం కల్పిస్తూ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో గత కొన్ని వారాలుగా కోర్టులో నానుతున్న స్థానకత వ్యవహారం కొలిక్కివచ్చినట్లైంది.కాగా తెలంగాణలో శాశ్వత నివాసం ఉంటున్న స్థానికులకు రాష్ట్ర వైద్య, దంత వైద్య కాలేజీల్లో అవకాశం కల్పించాల్సిందేనని తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 5న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిని సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం విచారించింది. వైద్య కళాశాలల్లో ప్రవేశాలు అంతకంత ఆలస్యం అవుతుండటంతో.. దీనిపై త్వరగా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరింది. అందుకు సమ్మతి తెలిపిన సీజేఐ త్వరితి గతిన పిటిసన్‌ను విచారించి పరిష్కరించింది.

## చిలుకూరు మండల స్థాయి బాల బాలికల క్రీడోత్సవాలు

**విద్యార్థులు చదువుతోపాటు ,క్రీడల్లో రాణించాలి**

**హెచ్ఎం కరుణాకర్ రెడ్డి**



**సూర్యాపేట, శుభ తెలంగాణ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలబాలికలకు మండల స్థాయిలో క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు. చిలుకూరు తాసిల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబు మండల స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి హాజీమ్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, అండర్ 14 ,అండర్ 17 బాల బాలికలకు 20, 21వ తారీకు రెండు రోజులు మొదటి రోజు బాలురులకు రెండో రోజు బాలికలకు క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ క్రీడోత్సవనీలో సెలెక్ట్ అయిన క్రీడాకారులను డివిజన స్థాయికి పంపిస్తామని తెలియజేశారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఈ క్రీడోత్సవాల నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలలో నైపుణ్యత సాధించాలని అన్నారు. విద్యార్థులు మంచి నడవడిక, సమాజ సేవ, భక్తిశ్రద్ధలతో ఉండాలని తల్లిదండ్రులకు మంచి పేరు, మండలానికి, దేశానికి గౌరవప్రదమైన ఉద్యోగ అభివృద్ధి సాధించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కరుణాకర్ రెడ్డి, పి ఈ టి లు సీతారామరెడ్డి, బ్రహ్మారెడ్డి, ప్రకాష్ ,శోభన్ బాబు, రేణుక మేడం,స్కూలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల రైతులు జాగ్రత్తగా ఉండాలన్న అధికారులు

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు , ఎమ్మార్వో రేముడాల ధ్రువ కుమార్**

**సూర్యాపేట, శుభ తెలంగాణ :** మునగాల మండల పరిధిలోని బరకత్ గూడెం గ్రామ రెవెన్యూ శివారు, పోలేని గూడెం పరిధి వద్ద ఎస్కేప్ కాలువలో గత రెండు రోజుల క్రితం బరాకత్ గూడెం గ్రామానికి చెందిన రైతు తన పంట పొలం వద్ద మోటార్ ఆన్ చేసేందుకు వెళ్లగా అటువైపు కాలువ లో మొసలి కనిపించడంతో భయంతో ఈ సమాచారం గ్రామస్తులకు చేరవేశాడు. దానితో గ్రామ ప్రజలు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలాన్ని పరిశీలించారు .మొసలి సంచరించి ఉన్న కాలువ సమీపంలోని చుట్టూ ఉన్న పంట పొలాల రైతులు కాల్వలోకి దిగేటప్పుడు జాగ్రత్త వహించాలని సూచించారు .ఈ సందర్భంగా చిలుకూరి ఎమ్మార్వో రేముడాల ధ్రువ కుమార్ మాట్లాడుతూ, ఇట్టి సమాచారాన్ని ఫారెస్ట్ అధికారులకు అందజేశామని వారు తెలిపారు. ఈరోజు శుక్రవారం సంఘటన స్థలాన్ని ఫారెస్ట్ అధికారులు పరిశీలించి చుట్టుపక్క రైతులను విషయం అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతమంతా పరిశీలించగా మొసలి కనిపించకపోవడంతో వారు రైతులను ఎలాంటి ఆందోళన పడవద్దు అని జాగ్రత్త పాటించాలని మొసలి కనిపించిన, కదలికలు కనిపించిన వెంటనే తమకు సమాచారం అందించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు ఎఫ్ బి ఓ శ్రీనివాస్, ఎఫ్ ఎస్ ఓ ఎం ఏ ఖదీర్ ,ఎఫ్ ఆర్ ఓ పి జ్యోతి ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ఈ పోషక పదార్థాలు తీసుకోండి



వాతావరణంలో మార్పులు వల్ల వర్షాకాలంలో జలుబు, దగ్గు, జ్వరం వంటివి వస్తాయి. ఒక్కసారి వర్షం పడితే చాలు.. వెంటనే సీజనల్ వ్యాధులు వచ్చేస్తాయి. దీంతో డెంగీ, మలేరియా వంటివి కూడా వస్తాయి. ఇవి ఒకసారి వస్తే వీటిని తగ్గించడం కూడా చాలా కష్టం. సీజనల్‌గా వచ్చే వ్యాధులు వస్తే బాడీలో రోగనిరోధక శక్తి వెంటనే తగ్గిపోతుంది. కాబట్టి వర్షాకాలంలో పోషకాలు ఉండే కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవాలి. అప్పుడే ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉంటారు. అరటి పండ్లు: ఆరోగ్యానికి అరటి పండ్లు ఎంతో మేలు చేస్తాయి. ఇందులోని పోషకాలు, విటమిన్లు వ్యాధినిరోధక శక్తిని తొందరగా పెంచుతాయి. జీర్ణ సమస్యలు ఉన్నవాళ్లకు అరటి పండు బాగా ఉపయోగపడుతుంది. అరటి పండ్లు తీసుకోవడం వల్ల పొట్ట తొందరగా నిండుతుంది. దీంతో ఈ సీజన్‌లో బయట ఫుడ్ తినరు. అప్పుడు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉంటారు. కాబట్టి రోజులో కనీసం ఒకసారైన అరటిపండును తినడం అలవాటు చేసుకోండి. గుడ్లు: పోషకాలు ఎక్కువగా ఉండే గుడ్లు ఆరోగ్యానికి చాలా మంచిది. చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు అందరు కూడా గుడ్లు తినవచ్చు. ఇందులోని ప్రొటీన్లు బలంగా ఉండేలా చేస్తుంది. అలాగే కండరాలను స్ట్రాంగ్ చేసి, వ్యాధినిరోధక శక్తిని పెంచడంలో గుడ్లు ప్రధాన పాత్ర వహిస్తాయి. అయితే వర్షాకాలంలో ఎక్కువగా దగ్గు, జలుబు వంటి ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండటంలో గుడ్లు సహాయపడతాయి. రోజూ ఉదయం లేదా సాయంత్రం ఉడికించిన గుడ్లు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు.మొక్కజొన్న: మొక్కజొన్న పొత్తుల్లో చాలా పోషకాలు ఉంటాయి. ఉడికించిన లేదా కాల్చిన పొత్తులను తింటే ఆరోగ్యంగా ఉంటారు. ఇందులో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే బరువును అదుపులో ఉంటుంది. అలాగే ఇందులోని ల్యూటిన్, ఫైటోకెమికల్స్ కంటి చూపును మెరుగుపర్చడంలో బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి తినే డైట్‌లో మొక్కజొన్న ఉండేట్లు చూసుకోవడం ఆరోగ్యానికి మేలు.

# గోధుమ పిండి వాడుతున్నారా? మీరు డేంజర్‌లో ఉన్నట్టే!




ఆహారం, అందుకు వాడే పదార్థాల కల్తీ కారణంగా మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇప్పటికే పంటల దిగుబడి కోసం రైతులు ఇష్టానుసారం పెస్టిసైడ్స్ వాడుతున్నారు. వాటి అవశేషాలు పంటల్లో ఉంటున్నాయి. దీని కారణంగానే అనేక దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే కొంత మంది స్వలాభం కోసం పంటల దిగబడి నుంచి అన్నీ కల్తీ చేస్తున్నారు. విషపూరిత రసాయనాలు వాడుతున్నారు. దీంతో చిన్న పిల్లల్లో కూడా అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా గోధుమ పిండిలో, తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది. ఈ సంవత్సరం ప్రారంభంలో, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో 500 మంది ప్రజలు కల్తీ బుక్‌వీట్ పిండిని సేవించి అస్వస్థతకు గురయ్యారు. ఇటీవలి సంఘటనలో, ఉత్తరప్రదేశ్‌లోని అలీఘర్‌లో ఫుడ్ సేఫ్టీ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎస్‌డీఏ) అధికారులు జరిపిన దాడిలో షాకింగ్ ఆవిష్కరణ జరిగింది. పిండి ప్యాకెట్లలో కలిపిన 400 కిలోల రాతి పొడిని అలబాస్టర్‌గా గుర్తించారు. సాధారణ కల్తీలను గుర్తించడం చాలా కీలకం. గోధుమ పిండి, గోధుమ గింజల నుండి తయారవుతుంది, సాధారణంగా లేత గోధుమరంగు నుండి తెలుపు రంగు వరకు ఉంటుంది. మెషిన్-గ్రౌండ్ పిండి చాలా మెత్తగా ఉంటుంది. పొట్టును కలిగి ఉండదు, అయితే రాయి-నేల పిండి ముతకగా ఉంటుంది, కొంత పొట్టును కలిగి ఉంటుంది మరియు వగరు వాసన కలిగి ఉంటుంది. గోధుమ పిండిని కల్తీ చేయడానికి ఇసుక మరియు ధూళి సుద్ద పొడి, అదనపు ఊక. కార్న్‌ఫ్లోర్ లేదా యారోరూట్ పౌడర్ కలుపుతున్నారు. ఇవి పిండి యొక్క పోషక విలువలను తగ్గిస్తుంది. ఆరోగ్యానికి హానికరం. సాధారణ కల్తీలు సుద్ద, టాల్కమ్ పౌడర్, రంపపు పొడి మరియు బెంజాయిల్ పెరాక్సైడ్ వంటి ప్రమాదకరమైన రసాయనాలు జీర్ణ సమస్యలకు, శ్వాసకోశ సమస?యలు తలెత్తే అవకాశం ఉంది. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దారితీయవచ్చు.

# పింపుల్స్ వేధిస్తున్నాయా?



పింపుల్స్ తో చాలా మంది బాధ పడతారు. ఫేస్ అందంగా ఉండాలని చాలా మందికి ఉంటుంది. కానీ స్కిన్ పాడవడం, పొడిబారడం, పింపుల్స్, నల్ల మచ్చలు వంటివి బాధ పెడుతుంటాయి. మరీ ముఖ్యంగా మొహం మీద కురుపులు ఉంటే అసలు బాగోదు కదా. ఈ సమస్యలతో బాధ పడేవారు చాలా మంది ఉన్నారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న, ఎన్ని పార్లర్స్ కు వెల్లినా సరే కొంత మందికి ఈ సమస్య తీరడం లేదు. పింపుల్స్ వచ్చాయంటే అంత తేలిగ్గా వెళ్లవు కూడా. మొటిమలు వచ్చాక మచ్చలు పడతాయి. అందుకే చాలా మంది పింపుల్స్ సమస్యను తగ్గించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారు. అయినా నో యూజ్ అంటారు కొందరు. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే కొన్ని పండ్లు తింటే పింపుల్స్ రాకుండా చూసుకోవచ్చు. ఇంతకీ అవేంటి అనుకుంటున్నారా? అయితే ఈ ఆర్టికల్ ను పూర్తిగా చదివేసేయండి. బెర్రీలు:మొటిమలను తగ్గించే వాటిల్లో బెర్రీలు ముందు వరుసలో ఉంటాయి. ఈ స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీలు, రాస్బ్బెర్రీలు, బ్లాక్ బెర్రీల్లు మొటిమలను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి అంటున్నారు నిపుణులు. విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి మొటిమలను తగ్గిస్తాయి. సో స్ట్రాబెర్రీ, బ్లూ బెర్రీ వంటి బెర్రీ ఫ్రూట్ లు కనిపిస్తే వదలకండి. కేకుల మీద ఉన్న బెర్రీలను చాలా మంది తినడానికి ఇష్టపడరు. కానీ ఇవి మీకు మంచి హెల్ప్ అవుతాయి. యాపిల్:యాపిల్ ను తినడం వల్ల కూడా మొటిమలు రావు అంటున్నారు నిపుణులు.

# మెదడు చురుగ్గా ఉండాలంటే..




అందరిలో స్మార్ట్‌గా ఉండాలని చాలా మంది భావిస్తారు. శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో.. మెదడు కూడా ఆరోగ్యంగా, చురుకుగా ఉండటం అంతే ముఖ్యం. అయితే మెదడు బాగా పనిచేయాలంటే మన శరీరానికి కావాల్సిన పోషకాహారం ఉండాలి. అప్పుడే ఎల్లప్పుడూ చురుకుగా ఉంటారు. అయితే మెదడు అనేది చురుకుగా పనిచేయాలంటే కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవాలి. శారీరకంగా, మానసికంగా సంతోషంగా ఉంటూ.. సరైన ఆహార పదార్థాలు తీసుకుంటేనే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అయితే మెదడు జ్ఞాపకశక్తి పెరిగి చురుకుగా పనిచేయాలంటే తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు ఏంటో మరి చూద్దాం. ఆరోగ్యానికి నట్స్ చాలా మేలు చేస్తాయి. వీటిని డైలీ తీసుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. బాదం, పిస్తా, వాల్‌నట్స్, గింజలు వంటి వాటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి. వీటివల్ల మెదడు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. పిల్లలను చిప్స్ వంటి మసాలా ఫుడ్స్ అలవాటు చేయకుండా వీటిని అలవాటు చేస్తే వాళ్ల మెదడు పనితీరు మెరుగుపడటంతో పాటు ఆరోగ్యంగా కూడా ఉంటారు.వేరుశనగ గింజల్లో శరీరానికి మంచి చేసే కొలెస్ట్రాలు ఉన్నాయి. వీటిని తినడం వల్ల ఒత్తిడి కూడా తగ్గుతుంది. ఇందులోని అన్‌శ్యాచురేటెడ్ కొవ్వులు వెంటనే తక్షణ శక్తిని ఇస్తాయి. అలాగే మెదడు పనితీరును కూడా మెరుగుపరుస్తాయి. క్యాలీఫ్లవర్, క్యాబేజీ, బ్రకోలి, పాలకూర, తోటకూర వంటి ఆకుకూరలు తినడం ఆరోగ్యానికి మంచిది. ఇందులోని పోషకాలు మెదడు సంబంధిత సమస్యను తగ్గించి దాని పనితీరును మెరుగుపర్చడంలో సాయపడుతుంది. వీటిలో ఉండే ఫైబర్ మెదడు చురుకుగా పనిచేసేలా చేస్తుంది. ఆరోగ్యానికి మేలు చేసే బెర్రీస్ పండ్లను తింటే తెలివిగా ఉంటారు. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. అలాగే ఒత్తిడి కూడా తగ్గుతుంది. ఈ పండ్లు అన్ని వయస్సు గల వారు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండటంతో పాటు జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది. వీటితో పాటు యాపిల్, అవకాడో, విటమిన్ సి ఎక్కువగా ఉన్న పండ్లు తిన్న మెదడు చురుకుగా పనిచేస్తుంది. సాల్మన్ చేపలు: సాల్మన్ చేపల్లో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాల వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అలాగే మెదడులోని కణాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. ఆందోళన, డిప్రెషన్, ఒత్తిడి వంటి వాటి నుంచి ఉపశమనం పొందవచ్చు.

# వీటిని వదిలేయండబ్బా.. సంతోషం మీ వెంటే ఉంటుంది..



ప్రస్తుతం చాలా మంది లైఫ్ స్టైల్ అస్తవ్యస్తంగా మారింది. సంతోషం, ఎంజాయ్, హ్యాపీ, జాయ్ వంటివి లేకుండానే జీవితాలు గడిచిపోతున్నాయి. ఇంట్లో మనశ్శాంతి కరువు అవుతుంది. బయట కంఫర్టబుల్ లేని లైఫ్ వల్ల ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారు. ఎదుటి వారితో ఇబ్బంది, ఇంట్లో వారితో గొడవలు, అయిన వారితో నో రిలేషన్, కానివారితో కయ్యాలు అంటూ లైఫ్ చాలా డిఫికల్ట్ గా మారుతుంది. ఇలాంటి లైఫ్ నే లీడ్ చేస్తున్నారు చాలా మంది. మరి లైఫ్ బాగుండాలంటే ఏం చేయాలి? ఎలాంటి లైఫ్ స్టైల్ వల్ల జీవితం అందంగా మారుతుంది. ఎలంటి టిప్స్ వల్ల సంతోషంగా ఉండవచ్చు అని ఆలోచిస్తున్నారా? అయితే జస్ట్ సింపుల్ ఈ ఆర్టికల్ ను పూర్తిగా చదివేసేయండి చాలు. మీకు కొన్ని చిన్న చిన్న టిప్స్ తెలుస్తాయి. కానీ అవి పెద్ద రిలీఫ్ ను ఇస్తాయి. లైఫ్ బాగుండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాల్సిందే అంటున్నారు నిపుణులు. కొన్నింటికి దూరంగా, కొందరికి దగ్గరా ఉండాలి. మనకి తెలిసి తెలియక చేసే కొన్ని అలవాట్లే మనల్ని ఎక్కువ బాధ పడెతుంటాయి. వాటి కారణంగా మనం తెలియకుండానే ఎక్కువగా ఎక్కువగా ఎఫెక్ట్ అవుతున్నాం.తప్పులు. మన తప్పులు మనకు అసలు తెలియవు. కానీ ఎదుటి వారి తప్పులు మాత్రం ఇట్టే కనిపిస్తాయి. అందుకే ఎప్పుడు కూడా ఇతరులు చేసే పనులు తప్పు అని, వారు ఏం చేసినా నెగటివ్ అంటూ మాట్లాడవద్దు. వారి మీద ద్వేషం పెంచుకోవద్దు. దీని వల్ల మానసిక ప్రశాంతత పూర్తిగా దెబ్బ తిని వారి కంటే దారుణంగా మీరు మారే అవకాశం ఉంది జాగ్రత్త. ఎదుటి వారి బాధ. ఎదుటి వారు ఏదైనా సమస్యతో బాధపడుతుంటే మనకు బాధ అనిపించాలి. లేదంటే జస్ట్ నార్మల్ గా అనిపించాలి. అప్పుడే మీ మనసు మంచిది అని అర్థం చేసుకోవచ్చు. కానీ ఎదుటి వారి బాధను మీరు సెలబ్రేట్ చేసుకుంటున్నా?, వారి బాధను మీరు సంతోషంగా ఫీల్ అయినా మీ మెంటాల్టీ రాక్షసత్వంతో కూడుకున్నదని అర్థం చేసుకోవచ్చు. సో ఇది మీలో ఉంటే ఇప్పుడే చెప్పకుండీలో వేసేయండి. ఎదుటి వారి బాధలో సంతోషాన్ని వెతుక్కోవద్దు. కోపం:చిన్న సమస్య ఉన్నా పెద్దగా అరవడం, ప్రతి ఒక్కరి మీద అజమాయిషీ చెలాయించడం, పెద్దరికం నిలబెట్టుకోకపోవడం వంటివి కోపం వల్లనే జరుగుతాయి. అందుకే ఈ కోపం అస్సలు మంచిది కాదు. మీ కోపం వల్ల ఇతరులకు బాధ అనిపిస్తుంది. కోపంలో చాలా తప్పులు చేయడం కూడా సహజమే. మాటలు కూడా కంట్రోల్ లో ఉండవు. ఒకరిని మాటలు అన్న తర్వాత మీరు బాధ పడినా సరే ఆ మాటలు వెనక్కు తీసుకోలేరు. సో కోపాన్ని కంట్రోల్ చేసుకోండి. మీ వల్ల అవడం లేదా? వాకింగ్, వ్యాయామం, యోగా వంటివి చేయండి. చాలా కూల్ గా ఉంటారు. కోపంలో ఇతరులు అరుస్తూ ఉన్నా సైలెంట్ గా కూర్చోవడం కూడా కష్టమే. కానీ రియాక్షన్ వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో కూడా ఒకసారి ఆలోచించండి. పోల్చుకోవడం: మీ లైఫ్ మీకు ప్రత్యేకం. ఇతరులతో అసలు పోల్చుకోవద్దు. ఇతరులతో పోల్చుకోవడం వల్ల నష్టమే ఎక్కువ. ఉన్నదాంట్లో సంతోషంగా ఉన్నప్పుడే మీ ఆరోగ్యం బాగుంటుంది. బాధ పడరు. స్వార్థం: ఈ క్వాలిటీ వల్ల చాలా సమస్యలు వస్తాయి. అన్నీ సార్లు స్వార్థం ఉండటం మనిషికి మంచిది కాదు. స్వార్థం వల్ల మీకు మంచి జరగాలి కానీ ఎదుటి వారికి నష్టం జరగవద్దు. ఇలా చేస్తే మనశ్శాంతి కరువు అవుతుంది. సో ఇది మనకి మంచిది కాదన్నమాట. అందుకే, స్వార్థాన్ని విడిచిపెడితే హ్యాపీగా ఉండవచ్చున్నమాట. ఏది జరిగినా సరే మన మంచికే అనుకోండి. అందరు మనవారే అనుకుంటే మీ లైఫ్ హ్యాపీగా ఉంటుంది. అదే విధంగా, ఇతరులకి సాయం చేయడం కూడా జర అలవాటు చేసుకోండి. ఈ లక్షణాలు కొన్ని కష్టంగా అనిపించినా మంచి ఫలితాలను అందిస్తాయి.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110